
తెనాలి: గుర్రపుడెక్కతో నిండిన నల్ల కాల్వ

వరుణుడు కరుణిస్తున్నాడు.. వర్షాలు పడుతున్నాయి.. అడపాదడపా సాగునీరు విడుదలవుతుంది.. అయినా పంటలు చేతికిరావడంలేదు. రైతుల ఇంట సిరులు కురిపించాల్సిన పంటలు నీరు లేక ఎండిపోతున్నాయి. కాల్వల్లో సాగునీరు సక్రమంగా పారి పొలాలను తడిపితే ఈ దుస్థితి ఉండదు. కానీ పూడిక, జమ్ముతో పూడిపోయిన కాల్వల్లో సాగునీరు పారుదల కావడంలేదు. దీంతో సకాలంలో పంటలకు నీరందక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సాగునీటి కాల్వల బాగు కాదు కదా కనీస మరమ్మతులు కూడా చేపట్టలేదు. పంటలు ఎండిపోతున్నాయి.. రక్షించండి మహాప్రభో అని అన్నదాతలు వేడుకున్నా పాలకులకు పట్టలేదు. గతంలో సాగునీటి సంఘాలు కాల్వల బాగుపై దృష్టి సారించేవి.. వాటిని కూడా వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో సాగునీటి కాల్వలు అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నేపథ్యంలో సాగునీటి కాల్వల బాగుపై పాలకులు దృష్టి పెట్టాలని రైతులు అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం జలవనరులశాఖా మంత్రి నిమ్మల రామానాయుడు సచివాలయంలో ప్రత్యేకంగా సమీక్ష చేయనున్నారు. సాగర్, డెల్టా కాల్వల మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా రైతులు కోరుతున్నారు.

మరమ్మతులు చేయాలి

- పూడికతో నిండిన సాగునీటి కాల్వలు
- వైసీపీ పాలనలో పట్టించుకున్న దాఖలాలే లేవు
- కృష్ణా పశ్చిమ డెల్టాలో నామరూపాలు కోల్పోయిన ఆధునికీకరణ
- నేడు మంత్రి నిమ్మల సమీక్ష..
- డెల్టా, సాగర్ కాల్వలకు నిధులు కేటాయించేనా?

నరసరావుపేట


అధ్వానస్థితిలో చిలకలూరిపేట మేజర్ కాల్వ


బాపట్ల: పూడికతీతలు లేక వ్యర్థాలతో పేరుకుపోయిన రేపల్లె పరిధిలోని మెయిన్ కెనాల్

గుంటూరు, నరసరావుపేట, జూలై 4 (ఆంధ్రజ్యోతి): పూడిక, జమ్ము, నాచులతో నాగార్జున సాగర్ కుడి కాల్వ పరిధిలోని కాల్వలు, పశ్చిమ డెల్టా పరిధి లోని సాగునీటి కాల్వలు నిండి పోయి ఉన్నాయి. మేజర్లు, మైనర్లు, సబ్‌మైనర్ కాల్వలు శిథిల స్థితికి చేరుకున్నాయి. సాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. కాల్వల్లో కంపచెట్లు పెద్దఎత్తున పెరిగాయి. జమ్ము, తూటు కాడ, రబ్బరు మొక్కలు కాల్వల నిండా అల్లుకుపోయాయి. ఇవి నీటి సరఫరాకు అవరోధంగా ఉన్నాయి. ఐదేళ్లుగా ప్రభుత్వం వాటి బాగుపై దృష్టి సారించ లేదు. మరమ్మతులకు నిధుల విడుదల చేయకుండా ప్రభుత్వం కాల్వలను గాలికొదిలేసింది. దీంతో సాగు నీటి కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఎండిపోతున్న పంటలను కాపాడుకునేం దుకు రైతులు నానాకష్టాలు పడాల్సి వచ్చినా పాల కుల్లో చలనంలేదు. కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వల్లో సాగునీరు ప్రవహించడం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు కృష్ణా డెల్టా, సాగర్ కాల్వలపై సమీక్ష నిర్వహించనున్న దృష్ట్యా ఆయన తొలుత ఇక్కడ నెలకొన్న పరిస్థితుల పై స్పష్టమైన అవగాహన ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని సాగునీటి రంగ నిపుణులు సూచిస్తున్నారు. కాల్వల మరమ్మతులకు నిధుల మంజూరుపై మంత్రి నిర్ణయం తీసుకోనున్నారు.

దారుణంగా కృష్ణా పశ్చిమ డెల్టా..


గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో కృష్ణా పశ్చిమ డెల్టా కింద 5.70 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో డ్రెయినేజీ వ్యవస్థని కూడా పశ్చిమ డెల్టా కలిగివున్నది. అటు కాల్వలు, ఇటు డ్రెయినేజీ సక్రమంగా ఉంటేనే పంటలు సజావుగా పండుతాయి. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా వరదనీరు డ్రెయినేజీ కాల్వల ద్వారా బయటకు వెళ్లిపోయి నష్టం తగ్గుతుంది. టీడీపీ హయాంలో 2014-15లో రూ.116.16 కోట్లు, 2015-16లో రూ.63.40 కోట్లు, 2016-17లో రూ.40.31 కోట్లు, 2017-18లో రూ.119.84 కోట్లు, 2018-19లో రూ.106.65 కోట్లను డెల్టా ఆధునికీకరణ కోసం ఖర్చు చేసింది. అయితే ఆ తర్వాత పగ్గాలు చేపట్టిన వైసీపీ ప్రభుత్వం కాల్వల నిర్వహణను గాలికొదిలేసింది. గత ఐదేళ్లలో ఏడాదికి సగటున రూ.9 కోట్ల వరకు కేవలం ఓ అండ్ ఎం పనులకు మాత్రమే నిధులు ఇచ్చింది. అయితే ఆయా పనులను ఇరిగేషన్ శాఖ సక్రమంగా చేయకుండా బిల్లులు డ్రా చేసుకున్నది. నేడు కృష్ణా పశ్చిమ డెల్టాలో ఏ కాల్వని చూసినా బావురుమనాల్సిన పరిస్థితి. కాల్వ గట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వాటి సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేయలేని పరిస్థితి. హెడ్ రెగ్యులేటర్లు, రెగ్యులేటర్లు మరమ్మతులకు గురై ఉన్నాయి. అక్కడక్కడ నిర్మించిన రిటైనింగ్ వాల్స్, సిమెంట్ కాంక్రీట్ లైనింగ్‌లు కొట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం గత నెలలో అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 13.62 కోట్లు విలువ చేసే ఓ అండ్ ఎం పనులను మళ్లీ అధికారులు ప్రతిపాదించారు. తెనాలి డివిజన్‌లో 85 పనులకు రూ.4.98 కోట్లు, రేపల్లె డ్రైనేజీ డివిజన్‌లో 61 పనులను రూ.3.55 కోట్లు, చీరాల డివిజన్‌లో 37 పనులకు రూ.3.75 కోట్లు, గుంటూరు ఛానెల్‌కు సంబంధించి ఐదు పనులను రూ.1.31 కోట్లతో ప్రతిపాదించారు. అయితే ఇవి ఏ మేరకు కాల్వల్లో సాగునీటి ప్రవాహానికి ఉపయోగపడతాయనేది ప్రశ్నార్థకమే. ఈ నేపథ్యంలో ఖరీఫ్ సీజన్ వచ్చేసింది. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీటిని కూడా కృష్ణా డెల్టాకు తరలింపు ప్రక్రియని టీడీపీ ప్రభుత్వం ప్రారంభించింది. దీని దృష్ట్యా ఓ అండ్ ఎం పనులను వేగవంతంగా పూర్తి చేయించి రాబోయే ఐదేళ్లలో కాలువలకు శాశ్వత మరమ్మతులు చేయించడంపై దృష్టి పెట్టాలి.

ఆధునికీకరణ అస్తవ్యస్తం

“ కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వల్లో ఏళ్లుగా సాగుతున్న ఆధునికీకరణ పనులు ఐదేళ్ల వైసీపీ పాలనలో నిర్లక్ష్యం కారణంగా నామరూపాలు లేకుండా పోయాయి. మూడు జిల్లాలకు సంబంధించి కొమ్మమూరు కాల్వ ఆధునికీకరణని తూతూమంత్రంగా చేసి పనులు నిలిపేశారు. మరోవైపు ఈపీసీ పద్ధతిలో కాంట్రాక్టులు దక్కించుకున్న ఏజెన్సీలు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు, బిల్లులు డ్రా చేసుకుని పత్తా లేకుండా పోయాయి. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కేవలం సీజన్‌లో కనీస పునరావాస మరమ్మతులు(ఓ అండ్ ఎం) మినహా మరెలాంటి పనులు చేపట్టలేదు. ఈ సంవత్సరం కూడా అవే పనులను ప్రతిపాదించారు. ఇవి ఇంజనీర్లకు జేబులు నింపడానికి పనికొస్తున్నాయి తప్ప కాల్వల్లో నీటి ప్రవాహానికి ఏమాత్రం మేలు చేకూర్చడం లేదు. ”

తక్షణావసరమైన పనుల గుర్తింపు

“ నాగార్జునసాగర్ కుడికాల్వల మరమ్మతులకు సంబంధించి ఇప్పటికే జల వనరులశాఖ 473 పనులను గుర్తించింది. రూ.22.54కోట్ల అంచనాతో ప్రతిపాదనలను మంత్రి నిమ్మల రామానాయుడికి అందజేసింది. తక్షణావసరమైన పనులు చేపట్టాలని ప్రభుత్వం జలవనరుల శాఖ అధికారులకు సూచించింది. సాగర్ లింగంగుంట్ల సర్కిల్ పరిధిలో 473 పనులను గుర్తించారు. ఈ పనులు చేపట్టేందుకు రూ.22.54 కోట్లుగా అంచనా వేశారు. కాల్వల్లో పూడిక తీత, కంపచెట్లు, జమ్ము, తూటుకాడ తొలగింపు పనులు చేపట్టేందుకు అంచనాలు రూపొందించారు. లింగంగుంట్ల ఓఅండ్ఎం డివిజన్ పరిధిలో 153 పనులకు రూ.7.63కోట్లు, మాచర్ల ఓఅండ్ఎం డివిజన్ పరిధిలో 133 పనులకు రూ.6.38కోట్లు, సత్తెనపల్లి పరిధిలో 107 పనులకు రూ.5.09కోట్లు, వినుకొండ పరిధిలో 24 పనులకు రూ.2.12 కోట్లు, లింగంగుంట్ల డివిజన్ పరిధిలో 56 పనులకు రూ.2.29 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ”





వైసీపీకి.. పేదల ఉసురు

- రాజధానిలో నిరుపేదల పింఛన్ కట్
- మూల్యాంకనం పేరుతో 4,422 మందికి తొలగింపు
- శ్వేతపత్రంలో గణాంకాల సహా వెల్లడించిన సీఆర్‌డీఏ
- అటు పింఛన్ అందక.. ఇటు పనులు లేక ఇబ్బందులు

గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధానిగా వెలుగులీనాల్సిన అమరావతిని పాడుపెట్టిన వైసీపీ ప్రభుత్వం పేదలనూ వదల్లేదు. రాజధానికి రైతులు భూములు ఇవ్వడంతో కూలీలు వ్యవసాయ పనులు కోల్పోయారు. ఈ క్రమంలో రైతులకు కౌలుతో పాటు నిరుపేదలకు పింఛన్లను టీడీపీ ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే 2019లో అధికారం చేపట్టిన వైసీపీ అమరావతి రాజధాని పనులను ఆపేసిన విషయం తెలిసిందే అదేవిధంగా అమరావతి పరిధిలో భూమిలేని నిరుపేదలు అప్పటివరకు పొందుతున్న పింఛన్‌ని లాగి పారేసింది. దాంతో వారంతా అటు పనులు లేక ఇటు పింఛన్ అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పేరుకు పింఛన్ల సంఖ్య పెంచామని డప్పు కొట్టుకొన్న నాటి సీఎం జగన్ అమరావతిలో తొలగించిన 4,422 మంది పింఛన్ల గురించి ఏమి సమాధానం చెబుతారన్న ప్రశ్న తలెత్తుతున్నది. అమరావతి రాజధానిపై తాజాగా సీఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రంలో ఈ విషయాన్ని ఏపీసీఆర్‌డీఏ గణాంకాల సహా కళ్లకు కట్టింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధానిలో భూమిలేని పేదలు దాదాపుగా 21,643 మందికి పింఛన్ అందేది. వైసీపీ అధికారంలోకి రాగానే ఆరు అంచెల మూల్యాంకనాన్ని అమలు చేసింది. దీనిని గతంలో ఏ ప్రభుత్వం అమలు చేసిన దాఖలాలు లేవు. తెల్లరంగు రేషన్‌కార్డునే ప్రామాణికంగా తీసుకుని పింఛన్లకు ఎంపిక చేసేవారు. 2019-20లో 20706 మందికి రూ.61.79 కోట్ల పింఛన్ అందింది. 2020-21లో ఈ సంఖ్య 19532కి తగ్గించారు. దాంతో రూ.58.41 కోట్లు చెల్లించారు. 2021-22లో 19425 మందికి రూ.57.75 కోట్లు చెల్లించారు. 2022-23లో 19,118 మందికి రూ.53.73 కోట్లు చెల్లించారు. 2022లో సెప్టెంబరు, అక్టోబరు పింఛన్లు నేటికీ చెల్లించలేదు. 2023-24లో పింఛన్ల సంఖ్యలో భారీగా కోత పెట్టి 17391కి కుదించారు. వీరికి రూ.56.35 కోట్లు చెల్లించారు. 2024-25లో 17221 మందికి మే నెల వరకు పింఛన్ల చెల్లింపు జరిగింది. ఇందుకోసం రూ.17.23 కోట్లు చెల్లించారు. అమరావతి రాజధానిపై అక్కసు, ఆర్థికభారాన్ని తగ్గించుకునే లక్ష్యంతో అర్హులైన 4,422 మంది పేదలను పింఛన్‌కు దూరం చేసింది. కారు లేకపోయినా ఉన్నట్లుగా, ఆదాయపు పన్ను చెల్లించకపోయినా ఐటీ కట్ అవుతున్నట్లుగా చూపించారు. అలానే ఎవరెవరి పేరుతో ఉన్న భూములు, ఆస్తులు పేదల పేర్లతో ఉన్నాయని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లు అధికంగా వస్తుందని కూడా సాకు చూపించి పింఛన్ కోత విధించారు. దాంతో ఆయా పేదలకు నోటి కాడ కూడు లాగేసినట్లైంది. ప్రస్తుతం టీడీపీ నేతృత్వ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దృష్ట్యా తమ పింఛన్లను పునరుద్ధరించాలని బాధితులు కోరుతున్నారు. కాగా వారిలో కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు.


విద్యాసంస్థల బంద్ విజయవంతం


నరసరావుపేటలో విద్యార్థుల ప్రదర్శన

నరసరావుపేట, జూలై 4: నీట్ లీకేజ్‌ని నిరసిస్తూ విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. బంద్ విజయవంతమైనట్లు విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల వద్దకు ఎస్‌ఎఫ్ఐ నాయకులు ర్యాలీగా వెళ్లి వాటిని మూయించారు. నరసరావుపేటలో విద్యార్థులు ప్రదర్శన చేశారు. నీట్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని, ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలని జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ డిమాండ్ చేశారు. మోదీ పాలనలో దేశంలో విద్యారంగం భ్రష్టు పట్టిందన్నారు. నీట్ లీకేజీతో నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు. జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తక విక్రయాల పేరిట దోపిడీ, అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు డి.అమూల్య, విక్రమ్, మణి, రోహిత్, సత్తి, ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మూయించారు. ఈ కార్యక్రమానికి జీ హర్ష, వాక్యనాయక్, అనంద్ నాయకత్వం వహించారు.

రహదారులు.. రయ్‌రయ్

- కేంద్రమంత్రి గడ్కరీ హామీతో ముందడుగు
- వైసీపీ హయాంలో మూలనపడిన రోడ్లకు కదలిక
- హైవేలతో గుంటూరు జిల్లా రూపురేఖల మార్పు
- అమరావతి అవుటర్ రింగురోడ్డు పనుల గ్రౌండింగ్
- చినకాకాని - గుండుగొలను - పొట్టిపాడు హైవే నిర్మాణం




గుంటూరు, జూలై 4 (ఆంధ్రజ్యోతి): అమరావతి అవుటర్ రింగురోడ్డు, చినకాకాని - పొట్టిపాడు హైవే, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న చినకాకాని - గుండుగొలను రోడ్లకు సంబంధించి కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ హామీ ఇచ్చారు. జిల్లా రూపురేఖలు మార్చే కీలక జాతీయ రహదారులవి. వాటిల్లో ఒకటి ఇప్పటికే చివరి దశలో ఉండగా మరో రెండు ప్లానింగ్‌లో ఉన్నాయి. డీపీఆర్‌లు కూడా సిద్ధమయ్యాయి. ఈ మూడు జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి అయితే పారిశ్రామికంగా జిల్లా గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుంది. వైసీపీ హయాంలో మూలనపడిపోయిన ఈ ప్రాజెక్టుల గురించి గురువారం సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో వాటి ప్రాధాన్యాన్ని వివరించి మంజూరు చేయించారు. రాబోయే ఐదేళ్లలో ఈ మూడు ప్రాజెక్టులు పూర్తి అయితే అమరావతి రాజధాని అభివృద్ధి శరవేగంగా ముందుకు సాగుతుంది. చినకాకాని - గుండుగొలను(విజయవాడ వెస్టు బైపాసు) జాతీయ రహదారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అప్పటి యూపీఏ-2 ప్రభుత్వ హయాంలో మంజూరైంది. అయితే పనులు గ్రౌండింగ్ చేయడానికి ఆలస్యమైంది. భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణం చేపట్టిన జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ వేగవంతంగా పూర్తి చేస్తున్నది. కృష్ణానదిపై భారీ వంతెనను నిర్మిస్తున్నది. అటు విజయవాడ, ఇటు గుంటూరు జిల్లాల వైపు రహదారి పనులను దాదాపుగా పూర్తి చేసింది. కొన్ని పెండింగ్ పనులపై దృష్టి సారించింది. మరోవైపు చినకాకాని - పొట్టిపాడు (విజయవాడ ఈస్టు బైపాసు రోడ్డు)కి సంబంధించి డీపీఆర్ మాత్రమే రూపుదిద్దుకొన్నది. ఒక దఫా రెవెన్యూ, జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ, రైల్వే, ఇరిగేషన్ తదితర శాఖలు గుంటూరు కలెక్టరేట్‌లో సమావేశమై చర్చించాయి. దీనికి సంబంధించి భూసేకరణ చేయాల్సి ఉన్నది. ఎలైన్‌మెంట్ అంతా పూర్తి అయింది. ఈ బైపాసు రోడ్డు నిర్మాణానికి కూడా కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజ్ దిగువన మూడు కిలోమీటర్ల పొడవునా బ్రిడ్జిని నిర్మించాలి. ఈ రెండు బైపాసు రోడ్లు జిల్లాలో చినకాకాని నుంచే ప్రారంభమౌతాయి. ఈ దృష్ట్యా రాబోయే రోజుల్లో చినకాకాని భారీ జంక్షన్‌గా మారనుంది.


వెస్టర్న్ బైపాస్

ఓఆర్‌ఆర్‌కి కేంద్రం సిద్ధం

అమరావతి రాజధాని మాస్టర్‌ప్లాన్‌లో అవుటర్ రింగురోడ్డుని ప్రతిపాదించారు. దీనిని కూడా కేంద్ర ప్రభుత్వమే నిర్మించేందుకు తాజాగా సుముఖత వ్యక్తపరిచింది. దాదాపుగా 190 కిలోమీటర్ల పొడవునా ఈ అవుటర్ రింగు రోడ్డుని ఇటు గుంటూరు, అటు కృష్ణా జిల్లాల్లో నిర్మించేందుకు ఎలైన్‌మెంట్ చేశారు. ఈ రోడ్డు జిల్లాలో ముత్తాయపాలెం, సత్తెనపల్లి, మందపాడు, పొత్తూరు, నారాకోడూరు, మున్నంగి మీదగా కృష్ణా జిల్లాలో కంకిపాడు, పొట్టిపాడు, ఆగిరిపల్లి, గంగినేని, కంచికర్ల వరకు నిర్మిస్తారు. ఇందుకోసం కృష్ణానదిపై రెండు భారీ బ్రిడ్జీలను నిర్మించాల్సి ఉంది. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రూ.17,761 కోట్ల నిధులు అవసరమౌతాయని అంచనా వేశారు. ఈ రోడ్డు వెడల్పు 150 మీటర్లుగా ఉంటుంది. ఆరు వరసలు, ఇరువైపులా సర్వీసు రోడ్లు నిర్మిస్తారు. 11 పెద్ద వంతెనలు, ఏడు ఆర్‌వోబీలు, రెండు సొరంగాలను కూడా నిర్మించాల్సి ఉంటుంది. దాదాపుగా 3,494 హెక్టార్ల భూమి ఈ ఓఆర్‌ఆర్ కోసం అవసరం అవుతుంది. అప్పట్లోనే భూసేకరణ వ్యయం రూ.4,198 కోట్లు అవసరం అవుతుందని అంచనాకు వచ్చారు. ఇప్పుడు పెరిగిన భూముల ధరలు, నిర్మాణ వ్యయంతో ప్రాజెక్టు ఖర్చు భారీగా పెరిగే అవకాశాలున్నాయి. అయినప్పటికీ కేంద్రం ఆమోదం తెలిపిందన్న సమాచారం రెండు జిల్లాల ప్రజలను సంతోషానికి గురి చేస్తున్నది. ఈ ఓఆర్‌ఆర్ నిర్మాణం జరిగితే పారిశ్రామికంగా మారుమూల ప్రాంతాలు గణనీయంగా అభివృద్ధి చెందుతాయి.



బిజినెస్

మరింత సులభంగా ఎస్‌బీఐ రుణాలు

న్యూఢిల్లీ: రుణాల మంజూరు ప్రక్రియను ఎస్‌బీఐ మరింత సులభం చేసింది. బ్యాంకు 69వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఇందుకోసం అనేక చర్యలు ప్రకటించింది. వ్యవసాయ రుణాల్లో ఉండే నష్ట భయాన్ని (రిస్క్) సరిగా అంచనా వేసి, వేగంగా రుణాలు మంజూరు చేసేందుకు కొత్తగా 35 కేంద్రీకృత వ్యవసాయ ప్రాసెసింగ్ సెల్స్ (ఏసీపీసీ) ఏర్పాటు చేసింది. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల హామీపై రుణాల మంజూరు కోసం తన ఎండ్ టు ఎండ్ డిజిటల్ యాప్ యోనో, భీమ్ ఎస్‌బీఐ పే యాప్‌లో రెండు ప్రత్యేక ఫీచర్లు జోడించింది. ఎస్‌బీఐ సూర్య ఘర్ లోన్ మంజూరు ప్రక్రియనీ సులభతరం చేసింది. ప్రవాస భారతీయుల బ్యాంకింగ్ అవసరాలు తీర్చేందుకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంది.

బైజూస్ జీతాలు చెల్లించాల్సిందే

ఎన్‌సీఎల్‌టీ

బెంగళూరు: ఎడ్యు స్టార్టప్ బైజూస్‌కి ఎన్‌సీఎల్‌టీ బెంగళూరు బెంచ్ గట్టి హెచ్చరిక చేసింది. ముందు ఉద్యోగుల జీతాల బకాయిలు చెల్లించాలని ఆదేశించింది. లేకపోతే బైజూస్ ఆదాయ, వ్యయాల పుస్తకాలను ఐసీఏఐ ద్వారా ఆడిట్ చేయించాల్సి ఉంటుందని హెచ్చరించింది. రైట్స్ ఇష్యూ ద్వారా సేకరించిన 20 కోట్ల డాలర్లు తమకు అందుబాటులో లేనందున ఇప్పటికిప్పుడు ఉద్యోగుల జీతాలు చెల్లించడం సాధ్యం కాదన్న బైజూస్ వాదనని ఎన్‌సీఎల్‌టీ తోసిపుచ్చింది. బైజూస్ ఇప్పటికే నడుస్తున్న బిజినెస్ సంస్థ కాబట్టి, వచ్చే ఆదాయం నుంచి ఉద్యోగుల జీతాలు చెల్లించడం పెద్ద సమస్య కాదని స్పష్టం చేసింది.

పదేళ్ల గరిష్ఠ స్థాయిలో ఇళ్ల అమ్మకాలు

న్యూఢిల్లీ: హైదరాబాద్‌తో సహా దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో గత ఆరు నెలల్లో 1,73,241 ఇళ్లు, ఫ్లాట్లు అమ్ముడు పోయాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 11 శాతం ఎక్కువ. గత పదేళ్లలో ఎన్నడూ ఈ నగరాల్లో ఇన్ని ఫ్లాట్లు, ఇళ్లు అమ్ముడుపోలేదని రియల్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా ఒక నివేదికలో తెలిపింది.

హైదరాబాద్‌లో మరింత పైకి: హైదరాబాద్ రియల్టీ గత ఆరు నెలల్లో 18,573 ఇళ్లు, ఫ్లాట్లు అమ్ముడయ్యాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 21 శాతం ఎక్కువని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ముంబై, ఢిల్లీతో సహా దేశంలో మరే ప్రధాన నగరంలోనూ ఇంత భారీ వృద్ధిరేటు నమోదు కాలేదు. ఆఫీసు స్పేస్ లీజుల విషయంలోనూ ఇదే పరిస్థితి. గత ఆరు నెలల్లో హైదరాబాద్‌లో 50 లక్షల ఎస్ఎఫ్‌టీ ఆఫీసు స్పేస్ కోసం లీజు ఒప్పందాలు జరిగాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 71 శాతం ఎక్కువని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది.

మార్కెట్ దూసుకెళ్తోంది.. జర జాగ్రత్త!



సెబీ, శాట్‌కు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచన

మరిన్ని ట్రిబ్యునల్ బెంచ్‌లను ఏర్పాటు చేయాలని సలహా..

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతున్న తరుణంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీతో పాటు సెక్యూరిటీస్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌కు (శాట్) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ సూచించారు. అంతేకాదు, వ్యవస్థ సుస్థిరత కోసం శాట్ మరిన్ని ట్రిబ్యునల్ బెంచ్‌లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. మార్కెట్ లావాదేవీలు భారీగా పెరగడంతోపాటు ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలు అమలులోకి తెస్తున్న నేపథ్యంలో ట్రిబ్యునళ్లపై పనిభారం గణనీయంగా పెరిగిందని, ఈ నేపథ్యంలో అధికారులు కొత్త బెంచ్‌లను ఏర్పాటు చేసే దిశగా ఆలోచించాలన్నారు. శాట్ కొత్త కార్యాలయంతోపాటు కొత్త వెబ్‌సైట్‌ను గురువారం ప్రారంభించిన సందర్భంగా చీఫ్ జస్టిస్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ పెట్టుబడులకు చట్టాలు రక్షణ కల్పించగలవని, వివాదాలను పరిష్కరించేందుకు సమర్థవంతమైన వ్యవస్థలున్నాయని ఎప్పుడైతే మదుపరులు భావిస్తారో.. వారు మార్కెట్లో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలుంటాయని, అలాంటి వాతావరణం దేశంలో పెట్టుబడుల పెరుగుదలకు, ఉద్యోగాల కల్పనకు, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. స్వలాభం కోసం ఒకరికొకరు హాని చేసుకునే ఆర్థిక ప్రపంచంలో శాట్ రిఫరీ పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. అందరూ నిబంధనలు పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉంటుంది. మార్కెట్ సత్ప్రవర్తన, కార్పొరేట్ పాలన ప్రమాణాల అంశాలకు సంబంధించి శాట్ వద్ద అప్పీళ్లు కొన్ని రెట్లు పెరిగిన నేపథ్యంలో ట్రిబ్యునల్ సమర్థవంతంగా, పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు శాట్‌లో ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని సూచించారు.

మోసగాళ్లపై సమాచారం ఇవ్వండి: బుచ్

మార్కెట్లో తప్పుడు పనులకు పాల్పడుతున్న వారి సమాచారం ఇవ్వాలని సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ మార్కెట్ వర్గాలను కోరారు. స్వప్రయోజనాల కోసం తప్పుగా ప్రవర్తించే వారిపై ఫిర్యాదు చేయాలన్నారు. ఏదైనా తప్పుడు ప్రవర్తన వ్యవస్థాగత సమస్యగా రూపుదాల్చకుండా, మరిన్ని కఠిన నిబంధనలు ప్రవేశపెట్టే అవసరం లేకుండా వీలైనంత త్వరగా చర్యలు చేపట్టడమే సెబీ ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.

కడప దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీలో కొత్త యూనిట్ ప్రారంభం

న్యూఢిల్లీ: దాల్మియా భారత్ ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో నిర్మించిన కొత్త యూనిట్‌లో వాణిజ్యపరమైన ఉత్పత్తి ప్రారంభమయింది. ప్రస్తుతం ఈ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం 2.6 ఎంటీపీఏ కాగా కొత్త యూనిట్‌తో అదనంగా 1.0 ఎంటీపీఏ సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ విస్తరణతో తమ కంపెనీ మొత్తం ఉత్పత్తి సామర్థ్యం 46.6 ఎంటీపీఏకు పెరుగుతుందని పేర్కొంది.

డీసీఐకి రూ.156.5 కోట్ల కాంట్రాక్టు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి (డీసీఐ) రూ.156.5 కోట్ల విలువైన కొత్త కాంట్రాక్టు లభించింది. కొచ్చిన్ పోర్టులో ఏటా నిర్వహించే డ్రెడ్జింగ్ పనుల కాంట్రాక్టును డీసీఐ దక్కించుకుంది. కాంట్రాక్ట్‌లో భాగంగా కొచ్చిన్ పోర్టు అవుటర్ ఛానల్, అప్రోచ్ ఛానల్, ఐసీటీటీ బేసిన్, ఎల్ఎన్‌జీ బేసిన్ ఛానల్‌లో డ్రెడ్జింగ్ పనులు చేపట్టాల్సి ఉంటుందని వివరించింది. మరో ఏడాది పొడిగించే నిబంధనపై ఈ కాంట్రాక్టు తమకు దక్కిందని డీసీఐ తెలియచేసింది.

2025 డిసెంబరు నాటికి సెన్సెక్స్ 1,00,000?

ఐదేళ్లకోసారి రెండింతలవుతున్న ఇండెక్స్

ముంబై: బీఎస్ఈ సెన్సెక్స్ గతంలో సాధించిన వృద్ధిని బట్టి చూస్తే, 2025 డిసెంబరు నాటికి 1,00,000 పాయింట్ల మైలురాయికి చేరుకోవచ్చన్న అంచనాలున్నాయి. గడిచిన 45 సంవత్సరాల్లో సెన్సెక్స్ 15.9 శాతం సంచిత వార్షిక వృద్ధిరేటు (సీఏజీఆర్) నమోదు చేసుకుంది. 1979 ఏప్రిల్‌లో 100 బేస్ పాయింట్లతో ఏర్పాటైన సెన్సెక్స్. ఇప్పటివరకు 800 రెట్ల వృద్ధిని సాధించింది. 15.9 శాతం సీఏజీఆర్‌ను ముున్ముందూ కొనసాగించగలిగితే వచ్చే ఏడాది డిసెంబరు నాటికల్లా లక్ష పాయింట్లకు చేరుకోగలదని ఓ ఆంగ్ల దినపత్రిక కథనం అంచనా వేసింది. స్వల్పకాలంలో ఒడుదుడుకులకు లోనైనప్పటికీ, దీర్ఘకాలికంగా చూస్తే మాత్రం సూచీలు వృద్ధి పథంలోనే పయనించనున్నాయని అంటోంది.

మార్కెట్ పర్యవేక్షణ కోసం కేబినెట్ మంత్రిని నియమించాలి..

సెన్సెక్స్ ప్రస్తుత 15.9 శాతం సీఏజీఆర్‌తో ప్రతి ఐదేళ్లకు రెట్టింపవుతూ వచ్చిందని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చైర్మన్ రామ్‌దేవ్ అగర్వాల్ అన్నారు. ఇదే ట్రెండ్ కొనసాగితే, 2029 నాటికి సెన్సెక్స్ 1,60,000కు చేరుకోగలదని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాదు, దేశీయ క్యాపిటల్ మార్కెట్ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కేబినెట్ సహాయ మంత్రిని నియమించాలని సూచించారు.

80,000 ఎగువన ముగిసిన సెన్సెక్స్

ముంబై: ఈక్విటీ సూచీలు గురువారం సరికొత్త ఉన్నత శిఖరాలకు చేరుకున్నాయి. క్రితం సెషన్‌లోనే 80,000 మైలురాయిని తాకి వెనక్కి వచ్చిన సెన్సెక్స్.. తొలిసారిగా ఆ స్థాయికి ఎగువన ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లు జరపడం ఇందుకు తోడ్పడింది. సెన్సెక్స్ ఒకదశలో 400 పాయింట్ల మేర ఎగిసి 80,392.64 వద్ద సరికొత్త ఆల్‌టైం ఇంట్రాడే రికార్డును నమోదు చేసింది. చివరికి 62.87 పాయింట్ల లాభంతో మరో జీవితకాల గరిష్ఠ స్థాయి 80,049.67 వద్ద స్థిరపడింది. 24,401 వద్ద ఇంట్రాడే రికార్డును నమోదు చేసిన నిఫ్టీ చివరికి 15.65 పాయింట్ల లాభంతో 24,302.15 వద్ద సరికొత్త గరిష్ఠ ముగింపును సైతం రికార్డు చేసింది. బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ విలువ కూడా సరికొత్త గరిష్ఠ స్థాయి రూ.4,47,30,452.99 కోట్లకు (5.36 లక్షల కోట్ల డాలర్లు) దూసుకుపోయింది.

పదేళ్లలో ఫార్మా ఎగుమతులు 13,000 కోట్ల డాలర్లు

ప్రస్తుతం 2500 కోట్ల డాలర్లు; తెలంగాణ వాటా 35 శాతం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): భారత ఫార్మా ఎగుమతులు వచ్చే పదేళ్ల కాలంలో 13000 కోట్ల డాలర్లకు (రూ.10.85 లక్షల కోట్లు) చేరనున్నాయని ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇప్కా) ప్రెసిడెంట్ డాక్టర్ బి.పార్థసారథి రెడ్డి అన్నారు. ప్రస్తుతం ఫార్మా ఎగుమతుల పరిమాణం 2500 కోట్ల డాలర్లున్నదని (రూ.2.08 లక్షల కోట్లు), అందులో ఒక్క తెలంగాణ వాటానే 35 శాతం ఉందని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం నుంచి జరుగనున్న 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్ (ఐపీసీ) వివరాలు తెలియచేయడానికి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచ ఔషధ మార్కెట్‌కు భారత్ ఎన్నో కీలక ఔషధాలు అందిస్తున్నదని తెలిపారు. ప్రపంచ మార్కెట్లో భారత ఫార్మాను మరింత విస్తరించి, పటిష్ఠం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. ప్రపంచ ఫార్మా రంగ ప్రముఖులందరినీ ఒకే వేదిక పైకి తెచ్చి ఫార్మా రంగాన్ని మరింత ఉత్తేజితం చేయడమే లక్ష్యంగా శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో ఐపీసీ నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రపంచంలోని భిన్న దేశాలకు చెందిన 12 వేల మంది ప్రతినిధులు, 74 మంది వక్తలు ఈ సదస్సుకు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. పది సంవత్సరాల తర్వాత ఇంత భారీ స్థాయిలో ఐపీసీ సదస్సు హైదరాబాద్ వేదికగా జరుగుతోందని ఆయన వెల్లడించారు.

ప్లేస్‌మెంట్ కాంక్లేవ్

ఫార్మా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్లేస్‌మెంట్ కోసం ఐపీసీలో భాగంగా ప్లేస్‌మెంట్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నట్టు ఐపీఏ అధ్యక్షుడు టీవీ నారాయణ చెప్పారు. పలు ఫార్మా కంపెనీలు ఇందులో పాల్గొని విద్యార్థుల కోసం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయని, అర్హులైన వారికి ప్లేస్‌మెంట్ లేఖలు కూడా అందచేయనున్నాయని ఆయన తెలిపారు. ఐపీసీలో ఇలాంటి ప్లేస్‌మెంట్ కాంక్లేవ్ నిర్వహించడం ఇదే ప్రథమమని చెప్పారు. అలాగే స్టార్టప్‌ల కోసం ప్రత్యేక సెషన్ నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. విద్యార్థులు తమ ఊహాత్మక ప్రాజెక్టులను ఇక్కడ ఆవిష్కరించినట్టయితే ఉత్తమ ఆవిష్కరణను కార్యరూపంలోకి తెచ్చేందుకు అవసరమైన ఆర్థిక సహాయం, అందచేయనున్నట్టు ఆయన చెప్పారు.

డబ్ల్యూహెచ్ఓ అభియోగంలో నిజం లేదు

భారతదేశంలో తయారవుతున్న ఔషధాల్లో 35 శాతం కల్తీ ఔషధాలే అన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికను ఐపీసీ ప్రతినిధులు ఖండించారు. తక్కువ ధరలో నాణ్యమైన ఔషధాల కోసం ప్రపంచం యావత్తు భారతదేశం వైపే చూస్తున్నదన్నారు. ప్రపంచ ఫార్మాగా ప్రసిద్ధి చెందిన మన దేశం కొవిడ్ సంక్షోభ కాలంలో 150 పైగా దేశాలకు వ్యాక్సిన్లు సరఫరా చేసిందని, అలాగే ఎన్నో కీలకమైన వ్యాక్సిన్లు ప్రపంచానికి అందించి ప్రజల ప్రాణాలు కాపాడుతున్నదని గుర్తు చేశారు.




బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	73,090 ▲	67,000 ▲	97,500
ముంబై	72,470 ▲	66,380 ▲	90,020

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



5వ తేదీ			
హైదరాబాద్	525	విజయవాడ	540
వరంగల్	527	గోదావరి	535
చిత్తూరు	573	విశాఖపట్నం	550
		డజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	112	విజయవాడ	123
వరంగల్	112	గుంటూరు	123
కరీంనగర్	112	ఒంగోలు	123
మహబూబ్‌నగర్	112	చిత్తూరు	122
కర్నూలు	112	నెల్లూరు	122
విశాఖపట్నం	124	అనంతపురం	123
గోదావరి	123		

నవ్య | చిత్రజ్యోతి

వేడుకగా నటి వరలక్ష్మి వివాహ రిసెప్షన్

తరలివచ్చిన సినీ, రాజకీయ ప్రముఖులు







సినీ నటి వరలక్ష్మి, ముంబైకు చెందిన వ్యాపారవేత్త నికోలయ్ సచ్‌దేవ్‌ల వివాహం రిసెప్షన్ బుధవారం రాత్రి చెన్నైలోని ఓ నక్షత్ర హోటల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆయన కుమారుడు మంత్రి ఉదయనిధి, మలయాళ నటుడు, కేంద్రమంత్రి సురేష్ గోపి, పీఎంకే అధ్యక్షుడు డాక్టర్ అన్బుమణి రాందాస్, బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కె.అన్నామలై, టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్, మాజీ సీఎం ఒ.పన్నీర్‌సెల్వం, మాజీ మంత్రి డి.జయకుమార్, శశికళతో సహా పలువురు రాజకీయ నేతలు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. చిత్రపరిశ్రమకు చెందిన సీనియర్ నటులు శివకుమార్, విజయకుమార్, నాజర్, నెపోలియన్, ప్రభుదేవా, ఆర్య, సిద్ధార్థ్, జీవా, అరవింద్ స్వామి, గౌతం కార్తీక్, మోహన్‌బాబు, సుదీప్, జాకీ ష్రాఫ్, తెలుగు చిత్రపరిశ్రమకు చెందిన బాలకృష్ణ, వెంకటేష్, అల్లు అరవింద్, సినీ నటి ఖుష్బూ, ఆండ్రియా, సుకన్య, దేవయాణి, రమ్యకృష్ణ, రోజా, సుహాసిని, సీత, సంగీత దర్శకులు దేవ, శ్రీకాంత్ దేవా, తమన్, దర్శకులు భారతీరాజా, ఎస్ఏ చంద్రశేఖరన్, మణిరత్నం, కేఎస్ రవికుమార్, పి.వాసు, బాలా, సురేష్ కృష్ణ, ఆర్కే సెల్వమణి, చేరన్, ఐశ్వర్య రజనీకాంత్, ఎ.వెంకటేశ్, ఏఎల్ విజయ్, అట్లీ, వసంత్‌బాలన్, నిర్మాతలు ఆర్‌బీ చౌదరి, ఏఎం రత్నం, ఐసరి కె.గణేష్‌తో పాటు అనేక మంది పాల్గొన్నారు. వివాహానికి ముందు జరిగిన సంగీత్ కార్యక్రమంలో సూపర్‌స్టార్ రజనీకాంత్, నటి త్రిష పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

- చెన్నై, (ఆంధ్రజ్యోతి)

డబ్బింగ్ పనుల్లో విశ్వంభర



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర'. ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌కు 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 10న విడుదల కానుంది. గురువారం ఈ సినిమా డబ్బింగ్ పనులు మొదలయ్యాయి. అత్యున్నత స్థాయి వీఎఫ్ఎక్స్‌తో తెరకెక్కుతోన్న ఈ భారీ బడ్జెట్ చిత్రంలో హనుమంతుడి భక్తుడిగా చిరంజీవి కనిపించనున్నారు. ఈ సినిమాలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: చోటా.కె.నాయుడు, సంగీతం: ఎం.ఎం.కీరవాణి.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/nDerGdD లో చదవండి.

సమస్యలివి... పరిష్కారాలేవి?

నంది అవార్డులు ఏవీ?

ఒకప్పుడు నంది అవార్డుల ఉత్సవమంటే సినిమావాళ్లకు ఓ పండుగ! అవార్డుల ప్రదానోత్సవాలు కూడా అంత ఘనంగా జరిగేవి. నటులకు ప్రోత్సాహకంగా ఉండేది. రెండు రాష్ట్రాలు విడిపడిన తర్వాత నంది అవార్డుల ప్రస్తావనే లేదు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన కొత్తల్లో 'సింహ' పేరుతో చిత్ర పరిశ్రమకు అవార్డులు ఇస్తామని ప్రకటించింది. అవార్డుల కోసం ఎంట్రీలు కూడా స్వీకరించింది. కానీ ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో కానీ పదేళ్ల నుంచి తెలంగాణలో అవార్డుల ఊసే లేదు.

ఆంధ్రాలో పరిస్థితీ అంతే

ఆంధ్రప్రదేశ్‌లో ఇంతకుముందు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో మూడేళ్ల కాలానికి సంబంధించి ఒకేసారి కమీటీలు వేసి, నంది అవార్డులు ప్రకటించింది. అంతకుముందు రెండేళ్లుగా కూడా నంది అవార్డులు ఇవ్వకపోవడంతో ఒకేసారి వేడుక నిర్వహించి మొత్తం ఐదేళ్ల కాలానికి ఒకేసారి నంది అవార్డులు ఇవ్వాలని ప్లాన్ చేసింది. ఇంతలో ఎన్నికలు జరిగి చంద్రబాబు ప్రభుత్వం అధికారం కోల్పోయి, జగన్ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించింది. ఆయన నంది అవార్డుల గురించి పట్టించుకోనే లేదు. ఇటీవల తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం నంది అవార్డుల పేరు మార్చి.. గద్దర్ పేరిట సినిమాలకు అవార్డులు ఇస్తామని ప్రకటించింది. అయితే ఆ తర్వాత దీని గురించి ప్రాథమికంగా కూడా చర్చ జరిగిన దాఖలాలు లేవు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి కానీ, విడివిడిగా కానీ చిత్ర పరిశ్రమకు అవార్డులు ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని చిత్ర పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

పరిశ్రమగా గుర్తించాలి

సినిమాను ఒక పరిశ్రమగా గుర్తించాలనే డిమాండ్ చిరకాలంగా ఉంది. అలా చేయడం వల్ల అనేక రాయితీలు లభిస్తాయి. ఫలితంగా చిత్ర నిర్మాణ వ్యయం తగ్గుతుంది. థియేటర్లు నిర్వహించేవారికి వెసులుబాటు కలుగుతుంది. ఖర్చులు కలసి వస్తాయి. రాయితీల కారణంగా చిత్ర నిర్మాణాల సంఖ్య పెరిగి ప్రభుత్వానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆదాయం పెరుగుతుంది.

టికెట్ ధరల తికమక

సినిమా టికెట్ ధరలు పెంచే అధికారం ప్రభుత్వాలకు ఉంది. చిత్ర నిర్మాణ వ్యయం అంచనాలకు మించి పెరిగిన నేపథ్యంలో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకోవడానికి టికెట్ ధరలు పెంచుకోవడానికి భారీ చిత్ర నిర్మాతలు విడుదలకు ముందు ప్రభుత్వాలను అభ్యర్థించడం ఇటీవలి కాలంలో ఓ అలవాటుగా మారింది. గతంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం- రూ. వంద కోట్ల బడ్జెట్ దాటిన సినిమాలకు ధరలు పెంచుకోవటానికి అనుమతి ఇస్తామని ప్రకటించింది. అయితే కొన్నిసార్లు బడ్జెట్ ఎక్కువ అయినా నిర్మాతలు ఖర్చును తక్కువగా చూపిస్తారు. దీని వల్ల గత ఏడాది రెండు పెద్ద సినిమాలు తీవ్రంగా నష్టపోయాయి. అంతే కాకుండా ఎంత కాలం సినిమా టికెట్ ధరలు పెంచుకోవచ్చనే విషయంపై కూడా అస్పష్టత ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా కల్కి సినిమాకు 14 రోజులు ధర పెంచటానికి ఇచ్చిన జీఓపై కేసు ప్రస్తుతం హైకోర్టులో ఉంది. కొన్ని సినిమాలకు తెలంగాణ ప్రభుత్వం టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతి ఇచ్చినా , ఆంధ్రా ప్రభుత్వం మొండిచేయి చూపించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందువల్ల రెండు రాష్ట్రాలు కలిపి టిక్కెట్ల ధర విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటిస్తే బావుంటుందని సినీ వర్గాలు కోరుకుంటున్నాయి. ఇదే విధంగా బుక్‌మై షో వంటి యాప్‌లకు ప్రేక్షకులు అదనంగా సర్వీస్ టాక్స్ చెల్లించాల్సి వస్తోంది. ఉదాహరణకు 250 రూపాయల టికెట్ ధరకు అదనంగా సుమారు 49 రూపాయలు బుక్‌మై షో కు చెల్లించాల్సి వస్తోంది. ఇలా కాకుండా ప్రభుత్వమే టికెట్లు విక్రయించే విధంగా యాప్‌లను అభివృద్ధి చేస్తే బావుంటుందంటున్నారు. జగన్ ప్రభుత్వం ఈ తరహా యాప్‌ను అభివృద్ధి చేస్తామని ప్రకటన చేసింది. కానీ ఇది కార్యరూపం దాల్చలేదు.



చిన్న సినిమాలూ బతకాలి!


ప్రతి ఏడాది తెలుగులో సుమారు 100 సినిమాలు విడుదల అవుతుంటాయి. వాటిల్లో పది నుంచి పదిహేను మాత్రమే పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే చిన్న సినిమాలు బతకాలంటే వాటికి ప్రత్యేకంగా రాయితీలు ప్రభుత్వ పరంగా ప్రకటించాలనే డిమాండ్ చిరకాలంగా ఉంది. ఈ విషయమై ప్రభుత్వంతో చర్చలు కూడా జరిగాయి. కానీ వాటిల్లో పురోగతి లేదు. థియేటర్లు దొరక్క ఇబ్బంది పడుతున్న చిన్న చిత్రాల నిర్మాతలను ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చి ఐదో ఆటగా చిన్న సినిమాను ప్రదర్శించుకోవడానికి అనుమతి ఇస్తామని ప్రకటించింది. కానీ అది అమలుకు నోచుకోలేదు. ఈ విషయం మీద కూడా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. అలాగే రాష్ట్రం విడిపోక ముందు సందేశాత్మక, ప్రయోగాత్మక చిత్రాలకు పది లక్షల రూపాయలు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందించేది. ఆ తరహా చిత్రాలు నిర్మించే నిర్మాతలకు ఇది ఉపయుక్తంగా ఉండేది. అటువంటి విధానాన్ని మళ్లీ చేపట్టాలని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి.

డిజిటల్ చార్జీలు కంట్రోల్ చేయలేమా?

ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలుగు రాష్ట్రాల్లోనే క్యూబ్(డిజిటల్ ఫార్మాట్‌లో చిత్రాల ప్రదర్శన) చార్జీలు ఎక్కువ. గతంలో ప్రింట్ల విధానం ఉండేది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని థియేటర్లు డిజిటలైజ్ అయ్యాయి. దీని వల్ల ప్రేక్షకుల సంఖ్యతో నిమిత్తం లేకుండా- ఒక షో వేస్తే క్యూబ్‌కు రూ. 6500 చెల్లించాల్సిందే. ముఖ్యంగా సింగిల్ థియేటర్ యజమానులు ఈ పద్ధతి వల్ల చాలా నష్టపోతున్నారు. డిజిటల్ ఛార్జీల విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే సింగిల్ థియేటర్లకు మేలు జరుగుతుంది. . లేకపోతే నష్టాలు భరించలేక ఎక్కువ థియేటర్లు కల్యాణ మండపాలుగానో.. షాపింగ్ మాల్స్‌గానో మారిపోయే అవకాశముంది.

ప్రభుత్వానికి అండగా నిలుస్తాం

సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణలో టాలీవుడ్ చిత్ర పరిశ్రమ అన్ని వేళలా తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలుస్తుందని టీఎఫ్‌సీసీ (తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్) తెలిపింది. ఈ మేరకు టీఎఫ్‌సీసీ అధ్యక్షుడు దిల్‌రాజు, కార్యదర్శి కేఎల్ దామోదర్ ప్రసాద్, కే శివప్రసాదరావు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. గతంలోనూ పలు సందర్భాల్లో చిత్ర పరిశ్రమ ప్రభుత్వానికి అండగా నిలిచింది, ఇకపైనా తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉంటామని తెలిపింది. డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడిలో నటీనటులు, దర్శక నిర్మాతలు, పంపిణీదారులు, థియేటర్స్ యాజమాన్యాలు తమవంతు సహకారాన్ని అందిస్తారు, దీనిపై త్వరలో ముఖ్యమంత్రిని కలసి చర్చిస్తాం' అని టీఎఫ్‌సీసీ తెలిపింది.



'జాయింట్ నంది అవార్డ్స్'...

తెలుగు సినీ రంగానికి సంబంధించి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో పైరసీ సమస్య ఒకటి. మరొకటి టికెట్ రేట్లు. అలాగే విద్యుత్ చార్జీలు కూడా తగ్గిస్తే.. పరిశ్రమకు మేలు జరుగుతుంది. తెలుగు సినీ రంగానికి తోడ్పడేలా ఇరు రాష్ట్ర ముఖ్యమంత్రులు కలిపి 'జాయింట్ నంది అవార్డ్స్' ప్రకటిస్తే బాగుంటుంది. ఒక సంవత్సరం హైదరాబాద్‌లో, ఇంకో సంవత్సరం అమరావతిలో ఆ వేడుకలను జరపాలి. ఇలా చేస్తే తెలుగు సినిమాకు.. తెలుగు వారికి మరింత ప్లస్ అవుతుంది.

- డి.సురేశ్‌బాబు, నిర్మాత

నంది అవార్డులను పునరుద్ధరిస్తే బాగుంటుంది



రాష్ట్రాలు రెండే కాని.. తెలుగు సినిమా రెండు రాష్ట్రాల్లోనూ ఆడుతోంది. గత ప్రభుత్వాలతో పోల్చితే ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రులు సినీరంగ అభివృద్ధికి, తోడ్పాటుకు సుముఖంగా ఉన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు కలసి మళ్లీ నంది అవార్డులను పునరుద్ధరిస్తే బాగుంటుంది. ఈ నిర్ణయం తెలుగు ప్రజలకు ఆనందం కలిగిస్తుంది. రేపు ముఖ్యమంత్రులిద్దరూ కలసి చర్చలు జరిపే నేపథ్యంలో ఇరు రాష్ట్రాలకు సంబంధించిన కళాకారులకు ఏదో ఒక పేరుతో అవార్డులు ప్రకటిస్తే బాగుంటుంది.

- ఎస్.వీ.రామారావు, సినీ చరిత్రకారుడు

రిమాండ్ ఖైదీకి బెయిల్ ఖైదీ పరామర్శ !

- 11కు పరిమితం చేసినా జగన్‌కు బుద్ధి రాలేదు
- వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నాడు
- పిన్నెల్లి సోదరుల పరారీలో జగన్‌ను విచారించాలి
- మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం


మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, జూలై 4: 'ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా నీకు బుద్ధి రాలేదా జగన్' అంటూ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నెల్లూరు సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన అనంతరం జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి స్పందించారు. జగన్ చేసిన వ్యాఖ్యలు సత్యదూరమన్నారు. రిమాండ్ ఖైదీని బెయిల్‌పై ఉన్న ఖైదీ పరామర్శించి ఓదార్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ నేతల్లో మార్పు రాలేదన్నారు. మాచర్ల నియోజకవర్గంలో మారణహోమం సృష్టించినప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్ స్పందించలేదని, ఇప్పుడు రామకృష్ణారెడ్డిని పరామర్శించడంపై పల్నాడులో ఘర్షణల వెనుక ఆయన హస్తం ఉందన్న స్పష్టమవుతోందన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష పడుతుందని అధికారంలో ఉన్నప్పుడు నువ్వు పలికిన చిలక పలుకులు ఏమయ్యాయి జగన్ అంటూ ఎద్దేవా చేశారు. పోలీసుశాఖలో వారికి అనుకూలంగా ఉండే ఉన్నతాధికారి సహకారంతో పిన్నెల్లి సోదరులు పరారయ్యారని, ఇప్పుడు జగన్ పరామర్శతో అది రుజువైందని అన్నారు. వైసీపీ హయాంలో పెట్టిన తప్పుడు కేసులపై స్పందించని జగన్ ఇప్పుడు రామకృష్ణారెడ్డిని వెనకేసుకొని రావడం వైసీపీ విధానం అర్థమవుతుందన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అర్ధరాత్రి అరెస్టులు చేయించిన విషయాన్ని మర్చిపోయావా జగన్ అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూతులోని మహిళా ఏజెంట్‌పై దాడి చేయటం, ఈవీఎం ధ్వంసం, అడ్డుకోబోయిన ఏజెంట్‌పై దాడి చేయించి తీవ్రంగా గాయపరచడం, మహిళను దుర్భాషలాడడం చేసిన వ్యక్తి నీకు సుద్ధపూసలా కనిపిస్తున్నాడా?, ప్రజలు నిన్ను, నీ మాటలను ఇక ఎంతమాత్రం నమ్మే స్థితిలో లేరని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు.

గుడ్లు బొక్కేసిన జగన్ మామ

- గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు రూ.178.5 కోట్ల బకాయిలు
- పలు పాఠశాలల్లో గుడ్ల సరఫరా నిలిపివేత
- చిన్నారుల పౌష్టికాహారానికీ ఎసరు పెట్టిన వైసీపీ
- మంత్రి లోకేశ్ సమీక్షలో విస్తుగొలిపే వాస్తవాలు వెలికి


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేశ్

గుంటూరు(కార్పొరేషన్), జూలై 4 : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని మరోమారు తేటతెల్లమైంది. చిన్నారులకు మేనమామలా ఉండి వారి యోగక్షేమాలు చూసుకుంటానని చెప్పిన నాటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి వాస్తవానికి విద్యార్థులు, చిన్నారులకు తీరని ద్రోహం చేశారు. మధ్యాహ్నభోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో గురువారం సెక్రటేరియట్‌లో నిర్వహించిన సమీక్షలో చేదు నిజాలు వెల్లడయ్యాయి.

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇవ్వాల్సిన గుడ్లను ఇవ్వడంలేదని మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. దీనిపై ఆయన వెంటనే స్పందించి గురువారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు గుడ్లపంపిణీ నిలిపివేతకు గత ప్రభుత్వ నిర్వాకమే కారణమని స్పష్టమైంది. రాష్ట్రవ్యాప్తంగా కోడి గుడ్ల కాంట్రాక్టర్లకు డిసెంబర్ నుంచి రూ.112.5 కోట్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు గత ఏడాది ఆగస్టు నుంచి రూ.66కోట్ల మేర జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయింది. భారీగా బిల్లులు బకాయి పడటంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలలకు గుడ్లు సరఫరాను ఆ కాంట్రాక్టర్ నిలిపివేశారు.

బకాయిలు చెల్లిస్తాం.. సరఫరా ఇవ్వండి

వాస్తవం ఇలా ఉంటే టీడీపీ ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేశారంటూ వైసిపికి చెందిన నీలిమీడియా తప్పుడు ప్రచారం మొదలెట్టింది. విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేశ్ దీనిపై సమీక్ష నిర్వహించి, గుడ్లు, చిక్కీలకు గత ప్రభుత్వం భారీగా బకాయిలు పెట్టి వెళ్లడంపై విస్మయం వ్యక్తం చేశారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గుడ్లు, చిక్కీలను పంపిణీ చేయాలని, గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన బకాయిలను అతిత్వరలో చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, మధ్యాహ్న భోజనపథకం డైరెక్టర్ బీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇటీవల విద్యాశాఖపై మంత్రి లోకేశ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించగా గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవెన పథకాల కింద రూ.3,480 కోట్లు బకాయి పెట్టడంతో వారి సర్టిఫికెట్లు విద్యా సంస్థల్లో నిలిచిపోయినట్లు తెలిసింది. విద్యార్థులు, చిన్నారులను అవస్థల పాల్జేసిన మేనమామ అంటూ లోకేశ్ అభిప్రాయపడ్డారు.

మాజీ ఎమ్మెల్యే పీఆర్కేను కస్టడికి ఇవ్వండి

- మాచర్ల కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు
- ఐదు గంటలపాటు కోర్టులో వాదనలు ● తీర్పు నేటికి వాయిదా

మాచర్లటౌన్, జూలై 4: మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని తమ కస్టడికి అప్పగించాలని కోరుతూ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గురువారం మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సాయంత్రం 4:30 నుంచి రాత్రి 9:30 గంటల వరకు దీనిపై వాదోపవాదనలు జరిగాయి. పోలీసుల కస్టడికి ఇస్తే మాచర్ల నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజు, మరుసటి రోజు జరిగిన ఘర్షణలకు సంబంధించి నిందితులను పట్టుకునేందుకు అవకాశం ఉంటుందని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల తరుపున న్యాయవాదులు ఏపీపీ రవీంద్రకుమార్, అశ్విన్‌కుమార్ తమ వాదనలు వినిపించారు. మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తరుపున హైకోర్టు న్యాయవాదులు బాలసత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డిలు తమ వాదనలు వినిపించారు. ఐదు గంటలపాటు వాదనలు జరిగాయి. న్యాయాధికారి శ్రీనివాస్ కల్యాణ్ ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును శుక్రవారంనకు వాయిదా వేశారు.



అల్లూరి సీతా రామరాజు చిత్రపటానికి సెల్యూట్ చేస్తున్న డీజీపీ ద్వారకా తిరుమల రావు

సఫాయి కర్మచారుల స్థితిగతులను మెరుగుపర్చాలి

- జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు డాక్టర్ పీపీ వావా
- జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష


అధికారులతో మాట్లాడుతున్న డాక్టర్ పీపీ వావా, కలెక్టర్ నాగలక్ష్మీ

గుంటూరు,(తూర్పు), జూలై 4: జిల్లాలో సఫాయి కర్మచారుల జీవన స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు, వారి సామాజిక, ఆర్థిక పునరావాస కార్యక్రమాలను సక్రమంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు డాక్టర్ పీపీ వావా జిల్లా ఉన్నతాధికారులకు సూచించారు. గురువారం గుంటూరు కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఆయన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీతో కలసి సఫాయి కర్మచారీలకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రజారోగ్య విభాగాలలో పనిచేస్తున్న సఫాయి కర్మచారులకు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై సాంఘీక సంక్షేమశాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కమిషన్ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పీపీ వావా మాట్లాడుతూ మాన్యువల్ స్కావెంజర్స్‌ను 2013లో ప్రభుత్వం రద్దు చేసిందని, ఎక్కడైనా మాన్యువల్ స్కావెంజర్స్ పని చేస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత యాజమాన్యలకు మొదటి విడతగా జరిమానా వేయటంతో పాటు చట్టప్రకారం శిక్షలు విధించటం జరుగుతుందన్నారు. పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల పరిహారాన్ని సుప్రీంకోర్టు రూ.30 లక్షలకు పెంచాలని ఆదేశాలు జారీ చేసిందని, వీటితో పాటు కుటుంబ సభ్యులకు ఇతర ప్రయోజనాలు కల్పించిందన్నారు. సఫాయి కర్మచారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించటానికి కేంద్ర ప్రభుత్వం 85 స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటుకు ఎటువంటి ష్యూరిటీలు లేకుండా రుణాలు ఇవ్వాలని బ్యాంకులను ఆదేశించిందన్నారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాలో సఫాయి కర్మచారుల సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు జరుగుతున్నాయని, మాన్యువల్ స్కావెంజర్స్ ఎక్కడ జరగటంలేదని, పారిశుధ్య పనుల నిర్వహిస్తూ సఫాయి కర్మచారులు మరణాలు జరగలేదని కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు.

సమావేశంలో డీఆర్వో పెద్ది రోజా, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఏ.గాయత్రిరాణి, ఎస్సీ కార్పొరేషన్, ఈడీ ప్రేమకుమారి, డీపీవో శ్రీదేవి, డీఎంహెచ్‌వో కే.విజయలక్ష్మీ నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో

సూత్రదారులు, పాత్రదారుల గుర్తింపు

- నిందితుల కోసం పోలీసుల ముమ్మర గాలింపు
- అజ్ఞాతంలోకి ముఖ్యులు.. పరారీలో పలువురు
- ఇప్పటికే పోలీసుల అదుపులో కొందరు..

గుంటూరు, జూలై 4 : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో నిందితుల కోసం పోలీసులు వేట ముమ్మరం చేశారు. ఈ కేసులో సూత్రదారులు, పాత్రదారులు ఎవరనే దానిపై పోలీసులకు స్పష్టత రావడంతో అరెస్టుల పర్వానికి తెరతీసారు. దీంతో కీలక వ్యక్తులు ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లారు. సూత్రదారుల్లో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, దేవినేని అవినాష్, మాజీ ఎంపీ నందిగం సురేష్ తదితరులు ఉన్నట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. అయితే పార్టీ కార్యాలయంపై దాడికి ఆదేశాలు ఇచ్చింది ప్రభుత్వ సలహాదారు అని పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో పోలీసులు ఆ దిశగా సాంకేతిక పరమైన ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. మరోవైపు పాత్రదారుల్లో కీలకమైన వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నేత పానుగంటి చైతన్య ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్ళారు. అయితే చైతన్య ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు. చైతన్యతో పాటు మరికొందరు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, రౌడీషీటర్లు, మాజీ రౌడీషీటర్లు ఈ దాడిలో ఉత్సాహంగా పాల్గొనగా వారి మాటలు విని నగరానికి చెందిన యువకులు, విద్యార్థులు, ఆటోడ్రైవర్‌లు, కూలి పనులు చేసుకునే వారు, గంజాయి ముఠాలు ఈ దాడిలో పాల్గొన్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. అరెస్టుల పర్వం మొదలైనప్పటి నుంచి దాడిలో పాల్గొన్న వ్యక్తుల్లో కొందరు అజ్ఞాతంలోకి వెళ్ళారు. ఆయా నాయకుల మాట విని దాడిలో పాల్గొన్న విద్యార్థుల్లో ఇప్పుడు ఆందోళన మొదలైంది. అన్యాయంగా తీసుకు వెళ్ళి మా పిల్లల భవిష్యత్ నాశనం చేసారని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పోలీసులు గుర్తించిన నిందితుల జాబితాలో కొందరు...

ఈ కేసులో ప్రధాన నిందితులుగా పోలీసులు పానుగంటి చైతన్య, ఏఆర్ రబ్బాని, బోడపాటి కిషోర్, మార్కెట్ బాబు, గేదెల రమేష్, వల్లెపు మహేష్, వీరారెడ్డి, లింగారెడ్డి, సుభాని, రామకృష్ణ, రమేష్, ఆజాం, ఉపేంద్ర, స్థంబాలగరువుకు చెందిన చల్లా శివకోటి, వెంగళరావునగర్‌కు చెందిన బొక్కా విఠల్, ధూపాటి నాని, నెహ్రూ నగర్‌కు చెందిన సీహెచ్ వినోద్, బొంగరాలబీడుకు చెందిన షేక్ బాజి, బ్రాడీపేటకు చెందిన రవీంద్ర గురుశెట్టి, మల్లెల రామకృష్ణ, రామిశెట్టి విశాల్, అరుణ్‌కుమార్ (బాబు), ప్రవీణ్(చిల్లు), దేవాపురంనకు చెందిన నల్లగంటి శ్రీను(గంటి), వెంకట్రావు (మొద్దు), ఏటీ అగ్రహారంనకు చెందిన దేవదానం, పట్టాభిపురంనకుచెందిన జగదీష్ (జగత్ నాయుడు), పేరూరి అజయ్, మారుతీనగర్‌కు చెందిన షేక్ మస్తాన్, ఆర్టీసీ కాలనీకి చెందిన సీహెచ్ వినోద్‌కుమార్, పాత గుంటూరుకు చెందిన కొండూరి మహేష్, షేక్ వలితో పాటు పలువురు కార్పొరేటర్లు, మరికొందరు షాడో కార్పొరేటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరి ఆధ్వర్యంలో దాడి జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. నిందితులలో అత్యధిక మంది మూడు, నాలుగు రోజుల క్రితమే అజ్ఞాతంలోకి వెళ్లిపోగా, మంగళ వారం అర్ధరాత్రి ఐదుగురు నిందితుల అరెస్టుతో మిగిలిన వారంతా బుధ వారం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం దాడి చేసిన నిందితులందరినీ గుర్తించి వారి చిరునామాలను తెలుసుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ముందుగా బుధవారం అరెస్ట్ చేసిన ఐదుగురు నిందితుల నుంచి మరికొంత మంది నిందితుల వివరాలను సేకరించినట్లు తెలుస్తోంది.

నిందితుల్లో అలజడి.. టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసిన కేసులో నిందితుల్లో అలజడి నెలకొంది. దీనిలో భాగంగా బుధవారం ఐదుగురు నిందితులను మంగళగిరి రూరల్ పోలీసులు అరెస్టు చేసిన విషయం విధితమే. దీంతో పార్టీ కార్యాలయంపై దాడిలో పాల్గొన్న నిందితులలో వణుకు మొదలైంది. అయితే పోలీసులు ఎవరెవరిని గుర్తించారు అనేది వారికి అంతుపట్టడం లేదు. దీంతో పోలీసులు గుర్తించిన జాబితాలో తాను ఉన్నానా లేదా అని ఎవరికి వారు హైరానా పడుతున్నారు. దీంతో ఆయా అనుమానితులంతా ఇళ్లకు రాకుండా వేర్వేరు చోట్ల తలదాచుకొని పరిస్థితిలను గమనిస్తున్నారు.

ఆయా వాహనాలు సీజ్ చేసేనా ?

టీడీపీ కార్యాలయంపై దాడికి సంబంధించిన కేసులో నిందితులు వినియోగించిన కార్లను కూడా సీజ్ చేస్తారా ? లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది. దాడికి పాల్పడిన సందర్భంలో ఉపయోగించిన కూడా సీజ్ చేయాలని టీడీపీ నాయకులు కోరుతున్నారు.

మహనీయులను స్మరించుకోవడం మన కర్తవ్యం

- డీజీపీ ద్వారకా తిరుమలరావు
- అల్లూరి జయంతి సందర్భంగా ఘన నివాళులు

గుంటూరు, జూలై 4: దేశాన్ని, ధర్మాన్ని కాపాడేక్రమంలో సర్వ స్వాన్ని త్యాగంచేసిన మహనీయు లను గుర్తుచేసుకోవడం మనందరి కర్తవ్యమని డీజీపీ ద్వారకా తిరు మలరావు అన్నారు. గురువారం మన్యంవీరుడు అల్లూరి సీతారా మరాజు జయంతి సందర్భంగా పోలీసు ప్రధాన కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ కాలంలో మన్య ప్రాంత ప్రజలపై బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణిచివేత, నిరం కుశత్వం పెచ్చుమీరుతున్న తరుణంలో అల్లూరి సీతారామరాజు ఆ ప్రజలకు అండగా నిలిచాడని, వారితో బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమాన్ని నిర్మించాడని కీర్తిం చారు. ఆపోరాటంలో చివరకు తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించాడని అన్నారు. అటువంటి దేశభక్తి గల త్యాగధనుల జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయమని డీజీపీ తిరుమలరావు తెలిపారు.

ఆర్మీ ఉద్యోగి హఠాన్మరణం


ఆర్మీ ఉద్యోగి షేక్.రజ్జుబాషా (ఫైల్)

బాపట్ల, జూలై 4 : బాపట్ల పట్టణంలోని భావపురి కాలనీకి చెందిన ఇండియన్ ఆర్మీ ఉద్యోగి షేక్ రజ్జుబాషా(42) జమ్మూకాశ్మీర్‌లో బుధవారం రాత్రి హఠాన్మరణం చెందారు. రజ్జుబాషా గత 22 సంవత్సరాలుగా ఆర్మీలో వివిధ హోదాలలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం హవల్దార్‌గా జమ్ముకాశ్మీర్ లోని రిజౌరి సెక్టార్‌లో పనిచేస్తున్న ఆయన విధి నిర్వహణలో ఉండగా గుండెపోటు రావటంతో మృతి చెందినట్లు సమాచారం. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు, తల్లి ఉన్నారు. రజ్జుబాషా భౌతికకాయం శుక్రవారం ఉదయం బాపట్లకు వచ్చే అవకాశం ఉందని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు తెలిపారు. రజ్జుబాషా భౌతిక కాయానికి అధికార లాంచనాలతో అంత్యక్రియులు జరపనున్నట్లు తెలిపారు.

పింఛన్ పంపిణీలో వీఆర్వో చేతివాటం

- వృద్ధురాలికి రూ. వెయ్యి తగ్గించి వచ్చిన వైనం
- అధికారులకు తెలియడంతో తిరిగిచ్చేస్తానంటూ ప్రాదేయం..

బాపట్ల, జూలై4: వేమూరు సమీపంలోని ధర్మపురంలో పింఛన్ పంపిణీలో వీఆర్వో చేతివాటం ప్రదర్శించింది. వివరాల్లోకి వెళితే.. ఈనెల 1న పింఛన్లు పంపిణీ చేసేందుకు వీఆర్వో సామ్రాజ్యం తన కుమారుడిని వెంట పెట్టుకుని ధర్మపురంలోనికి వెళ్లింది. మున్నంగి సాయమ్మ అనే వృద్ధురాలికి రూ.6 వేలు పింఛన్ ఇచ్చింది. తనకు రూ.7 వేలు రావాలి కదా? రూ.6 వేలే ఇచ్చావేంటని ఆ వృద్ధురాలు ఆ వీఆర్వోను ప్రశ్నించింది. నీది వృద్ధాప్య పింఛన్ కింద లేదని, వికలాంగ పెన్షన్ కింద మారిందని అంటూ బుకాయించి చెప్పి ఆమె వెళ్ళిపోయింది. ఈ విషయాన్ని గురువారం ఆ వృద్ధురాలు ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్ళగా విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. వీఆర్వో సామ్రాజ్యం గురువారం రాత్రి సాయమ్మ ఇంటికి వెళ్ళి నీ వద్ద తీసుకున్న రూ.1000 తిరిగిచ్చేస్తాను ఎవ్వరికి చెప్పవద్దంటూ ప్రాదేయ పడింది.

ఐటీఐలో ప్రాంగణ ఎంపికలు

తెనాలి అర్బన్, జూలై 4 : తెనాలి ఐటీఐలో గురువారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ నిర్వహించారు. 22 కంపెనీల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు రాత పరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. అమరాన్ బ్యాటరీస్, ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్, ఐటీసీ, టీవీఎస్, టాటా, జోసిల్ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 350 మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ రావి చినవెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్ రాజేంద్రప్రసాద్,ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

అమెరికాలో మెరిసిన తెలుగు తేజం

- పరిశోధనకుగాను పేటెంట్ హక్కు లభ్యం
- ఈఎస్‌డీ ప్రొటక్షన్ కోసం ఎస్‌సీఆర్ డివైస్ రూప కల్పనకు కృషి


క్రాంతి నాగోతు


నకరికల్లు, జూలై 4 : అమెరికాలో తెలుగు తేజం మెరిసింది. తన బృందం ఆవిష్కరణకు అమెరికా ప్రభుత్వం పేటెంట్ ఇచ్చింది. పల్నాడుజిల్లా నకరికల్లు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన క్రాంతి నాగోతుతో పాటు జేమ్స్‌పౌలు, రాజ్‌కుమార్‌ల ముగ్గురు సభ్యులతో కూడిన బృందం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఎస్‌సీఆర్ డివైస్‌ను రూపొందించారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో వినియోగించే ఈఎస్‌డీ రక్షణ కోసం వీరు కనుగొన్న ఎస్‌సీఆర్ డివైస్ టెక్సాస్ ఇనుస్ట్రుమెంట్ ఇన్ కార్పోరేట్ సంస్థకు అందజేశారు. ఆ సంస్థకు అమెరికా పేటెంట్ హక్కును కల్పించింది. ఈ పరిశో,దనలో క్రాంతి నాగోతు కీలక భూమిక పోషించాడు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన క్రాంతి నాగోతు బాలస్వామి, విజయ రాణి దంపతుల పెద్ద కుమారుడు. ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ సైన్స్ పరిశోధన చేసి గౌరవ డాక్టరేట్ పొందాడు. తాను రూపొం దించిన ఈ డివైస్‌కు పేటెంట్ హక్కు రావటం ఒక మంచి పరిణామమని క్రాంతి నాగోతు తెలిపారు.

భార్యపై అనుమానంతో హత్య

- గొడ్డలితో తలపై మోది చంపిన వైనం ● మద్యం మత్తులో ఘాతుకం

యడ్లపాడు, జూలై 4: ముప్పై ఏళ్ళ క్రితం పెళ్ళిచేసుకున్న భార్యపై అనుమానం పెంచుకున్నాడు భర్త. అదే విషయంలో ఆమెతో గొడవ పడ్డాడు. క్షణికావేశంలో ఇంట్లో ఉన్న గొడ్డలితో తలపై మోది హత్యచేశాడు. మద్యం మత్తులో ఘాతుకానికి పాల్పడిన నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం తిమ్మాపురం ఎస్సీ కాలనీలో జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యడ్లపాడు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన టైలర్ రావూరి నాగేశ్వరరావు 40 ఏళ్ళ క్రిందట వేదకుమారి(55)ని వివాహం చేసుకున్నాడు. గత కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న నాగేశ్వరరావు తరచూ మద్యం తాగి వచ్చి వేధిస్తున్నాడు. చుట్టు ప్రక్కల వారు జోక్యం చేసుకుని సర్ది చెబుతూ వస్తున్నారు. అయితే అనుమాన భూతం వీడని నాగేశ్వరరావు గురువారం ఉదయం మద్యం తాగి ఇంటికి వచ్చాడు. భార్య వేదకుమారికి వెనుకగా వచ్చి గొడ్డలితో తలపై మోదాడు. దీనితో ఆమె కుప్పకూలగా కుటుంబ సభ్యులు, చుట్టుప్రక్కల వారు గమనించి చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. హత్యకు పాల్పడిన నాగేశ్వరరావు తనంతట తానుగా పోలీసులకు లొంగిపోయాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, యడ్లపాడు ఎస్ఐ శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్‌లు ఘటనా స్థలానికి చేరుకుని విచారించి, కలహాలు, అనుమానంతోనే తన భార్యను నాగేశ్వరరావు హత్య చేసి ఉంటాడని పోలీసులు వెల్లడించారు.

ఆస్పైర్ బయోనెస్ట్‌తో ఎస్‌ఆర్‌ఎం ఎంవోయూ


ఎంవోయూ పత్రాలను చూపుతున్న ఆస్పైర్, ఎస్ఆర్ఎం ప్రతినిధులు

మంగళగిరిసిటీ, జూలై 4: భారత్‌లో బెస్ట్ ఇంక్యుబేషన్ కేంద్రంగా గుర్తింపుపొందిన ఆస్పైర్ బయోనెస్ట్ (హైదరాబాద్)తో మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. దేశీయ విపణిలో అందుబాటులో వుండే వివిధ రకాల ఉత్పత్తుల రూపకల్పనకు అవసరమైన పరిశోధన, అభివృద్ధి, ఇతరత్రా ప్రయోజనకర వర్క్‌షాపు నిర్వహణ కోసం రెండు సంస్థలు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. ఇటీవల హైదరాబాద్ వెళ్లిన ఎస్ఆర్ఎం రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్, బయోలాజికల్ సైన్సు ప్రొఫెసర్లు ఆచార్య జయశీలన్, డాక్టర్ చెరుకూరి పిచ్చియ్య లు బయోనెస్ట్ డైరెక్టర్ రాజగోపాల్‌ను కలిసి ఎంవోయూకు అవసరమైన నిర్ణయాలను తీసుకున్నారు. అనంతరం ఎంవోయూ పత్రాలపై డాక్టర్ ప్రేమ్‌కుమార్, ఆచార్య రాజగోపాల్ సంతకాలు చేశారు. ఈఒప్పందం వలన విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు, రీసెర్చి ప్రాజెక్టులపై టెక్నాలజీ వినిమయం, క్షేత్రస్థాయి సందర్శనలు సాధ్యమవుతాయని వర్సిటీ పేర్కొంది. కార్యక్రమంలో బయోనెస్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనిల్ కొండ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిట్టమీదపల్లెలో వ్యక్తి దారుణ హత్య


వివరాలను సేకరిస్తున్న పోలీసులు, వెంకటరెడ్డి (ఫైల్‌ఫోటో)

వెల్దుర్తి, జూలై 4: పల్నాడుజిల్లా, వెల్దుర్తి మండలంలోని మిట్టమీదపల్లెలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. గ్రామానికి చెందిన పులి వెంకటరెడ్డి(47) వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం సాయంత్రం మద్యం తాగేందుకు గ్రామ సమీపంలోని ఓ పొలాల్లోకి వెళ్లాడు. ఘటనా ప్రాంతాన్ని పరిశీలిస్తే అతనితో పాటు మరి కొందరు ఉండి మద్యం తాగినట్లు తెలుస్తోంది. అయితే వెంకటరెడ్డి వివాదాలకు, రాజకీయాలకు దూరంగా ఉంటాడని గ్రామస్థులు చెబుతున్నారు. మద్యం తాగిన సమయంలో ఘర్షణ జరిగి హత్యకు గురైనట్లు తెలుస్తోంది. మెడ భాగంలో పదునైన ఆయుధంతో దాడి చేయడంతో వెంకటరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➾ మంగళగిరి హైవే నందు గల హోటల్ మరియు లాడ్జిలో రిసెప్షన్ నందు పనిచేయుటకు యువకులు కావలెను. భోజనం + వసతి సౌకర్యం కలదు. సెల్: 9966846756, 7801062777. AJG-191198

➾ గుంటూరు సిటీలోని గోరంట్ల లోని విద్యాసంస్థల నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. డ్యూటీ : 12 గం॥లు, జీతం : 10,000/- + భోజనం కలదు. గుంటూరు సిటీలోనివారికి ప్రాధాన్యత. Ph : 6304407938 RK-1218

➾ గుంటూరులోని అడ్వకేట్ ఆఫీస్‌నందు పనిచేయుటకు అనుభవం కలిగిన కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. ఫోన్ : 93469 83822 RK-1237

➾ ప్రభావతి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 9849230580, అడ్రస్ : 1/4,రామన్నపేట, కొరిటెపాడు, గుంటూరు. RK-1233

➾ గుంటూరులోని ప్రముఖ కంపెనీకి కారు డ్రైవర్ కావలెను. కనీసం 10 సం.ల అనుభవం కలిగి హై ఎండు కారు నడుపగల డ్రైవర్ కావలెను. సంప్ర॥ 9133399258, 83410 47069. SJA-119

➾ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12,000. సంప్ర॥ 9550745296. AJV-192984

➾ వార్డెన్ కావలెను. 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులను చదివిస్తూ వారి బాగోగులు చూడుటకు వార్డెన్ కావలెను. అన్ని వసతులతో కూడిన జీతం. శ్రీ రాఘవేంద్ర విద్యాసంస్థలు, కురిచేడు, ప్రకాశం జిల్లా. 9490327336 AJO-190344

అమ్మకము

➾ సత్తెనపల్లి పట్టణములో మహేశ్వరి బార్ & రెస్టారెంట్ బిల్డింగ్ (22.5X120) ఉత్తరం, దక్షిణం 30 అ॥ రోడ్ గల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ఫోన్ : 9573711108. AJG-191022

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➾ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999 AJB-194774

PLOT FOR SALE

➾ అమరావతి రోడ్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (Lam) ఎదురు వేగంగా నిర్మాణము జరుగుచున్న Villas / Open Plots వెంచర్‌లో E/W ఫేసింగ్ Plots అమ్మకానికి కలవు. సంప్ర॥ 63097 63997. RK-1220

అద్దెకు

➾ గుంటూరు సిటీలోని అమరావతి రోడ్డులో లిఫ్ట్, పార్కింగ్ సౌకర్యంతో G+3 కమర్షియల్ స్పేస్‌తో అద్దెకు కలదు. సంప్ర॥ 9247584261. AJG-191473

పోయినవి

➾ Dasari Arun Kumar S/o Dasari Basava Kotaiah (Late), D.No:32-8-4/1, అలపాటి నగర్, సుల్తానాబాద్, తెనాలి, Grt Dt, A.P. మా నాన్నగారు నాకు రాసిన ఒరిజినల్ వీలునామా డాక్యుమెంట్ నెంబర్ BK-III OF 77/2005. (SRO TENALI), ఇంటి దగ్గర నుండి తెనాలి రైల్వే స్టేషన్ దగ్గరలోని జిరాక్స్ తీయుటకు వెళ్తుండగా దారిలో ఒరిజినల్ వీలునామా డాక్యుమెంట్ పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్ 9966311801 కు తెలుపగలరు. AJG-191606

EDUCATION

➾ Join BCom Comp App Learn Tally, BA Economics or His story or Special English learn MS Office in first 2 sems free, Limited seats, PLNM Degree College, Opp. ANU, 9177408565 AJG-191470

➾ Join BSc Comp Sci Learn Python, join BSc Electronics learn Basics of CMOS VLSI in first 2 sems free, Limited seats, PLNM Degree College, Opp. ANU, 9177408565 AJG-191469

SPOKEN ENGLISH

➾ ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు : సులభంగా మాట్లాడండి 5 రోజులు ఆఫ్ / ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా రేపటి నుండి హాజరుకాండి, ప్రామాణిక 10/4, అరండల్‌పేట, మాలకొండయ్య కాలనీ, గుంటూరు. సెల్ : 94405 39029. AJG-191472

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు

ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	99639 84109
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు, మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

పల్నాడు వార్తలు

మాచర్ల ◆గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు



రాష్ట్ర ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్డాను గురువారం మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని రాష్ట్ర ఇంటిలిజెన్స్ కార్యాలయంలో లడ్డాను కలిసి అభినందనలు తెలిపారు. మాచర్లలో రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు.
- మాచర్ల రూరల్

ఐదు నెలలుగా అందని డైట్ బిల్లులు

● పరిశుభ్రమైన తాగునీటికి నోచుకోని బాల బాలికలు

రెంటచింత, జూలై 4 : సంక్షేమ హాస్టళ్లను పునఃప్రారంభించి 22 రోజులు కాగా, పెండింగ్ బిల్లులు రాకపోవడంతో వార్డెన్లు ఆర్థిక భారంతో కుంగిపోతున్నారు. తమకు వచ్చే జీతాలతో కుటుంబ పోషణ చూసుకుంటూనే మిగిలిన సొమ్మును వసతి గృహాల నిర్వహణకు ఖర్చుపెడుతున్నామంటూ వాపోతున్నారు. రెంటచింతలలో బీసీ బాలుర, బాలికల, ఎస్సీ బాలుర, బాలికల, గిరిజన సంక్షేమ ఆశ్రమ హాస్టళ్లున్నాయి. హాస్టల్ల నిర్వహణకు సంబంధించిన నెలవారీ బిల్లులు పంపుతున్నా పై స్థాయిలో పట్టించుకునే వారు లేరని వార్డెన్లు ఆందోళన చెందుతున్నారు. ఒక్కో వార్డెన్ లక్షలకు లక్షలు వడ్డీలకు తెచ్చి ఏప్రిల్ వరకు విద్యార్థులకు భోజనాలు పెట్టారు. మహిళా వార్డెన్లు బంగారం తాకట్టు పెట్టి మరీ హాస్టళ్ల నిర్వహణను చేపట్టారు. బీసీ బాలికల హాస్టల్ వార్డెన్ శారద ఈనెల 3న ఉద్యోగ విరమణ చేశారు. ఎస్సీ బాలుర హాస్టల్‌తో పాటు మరో హాస్టల్‌లో విద్యార్థులకు బోరు నీరే దిక్కయింది. మినరల్ వాటర్ తెప్పించే అవకాశం లేదు. 5 హాస్టళ్లలో 700 మంది బాల బాలికలున్నారు. లక్షల్లో పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంది. కూటమి ప్రభుత్వ పాలనలోనైనా మంచి రోజులు వస్తాయా? అని హాస్టళ్ల సంరక్షణాధికారులు ఎదురు చూస్తున్నారు.

పాఠశాల డైరెక్టర్ అనుమానాస్పద మృతి



గుమ్మడి నాగిరెడ్డి (ఫైల్)

దాచేపల్లి, జూలై 4: దాచేపల్లి ఆక్స్‌ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ గుమ్మడి నాగిరెడ్డి గురువారం అనుమానాస్పదంగా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలప్రకారం.. నాగిరెడ్డి(53) ఈనెల 1నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అనంతరం గురువారం దాచేపల్లిలోని వాసవి గ్రీన్‌వెంచర్ వద్ద గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి సమాచారం ఇచ్చారు. దాచేపల్లి ఎస్ఐ శివనాగరాజు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. నాగిరెడ్డి కుటుంబ సభ్యులను అక్కడకు పిలిపించగా ఆ మృతదేహం నాగిరెడ్డిదిగా వారు గుర్తించారు. నాగి రెడ్డి స్వస్థలం దాచేపల్లి మండలంలోని ముత్యాలంపాడు. నాగిరెడ్డి మృతి విషయాన్ని తెలుసుకున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి భార్య కొంత కాలం క్రితం మృతి చెందారు. నాగిరెడ్డికి ఇద్దరు కుమారులు వున్నారు. అయితే పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దాచేపల్లి ప్రభుత్వ వైద్యశాఖలు తరలించారు.

స్వామి వివేకానంద విగ్రహానికి ఘన నివాళి

మాచర్ల రూరల్, జూలై 4: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యాన గురువారం పట్టణంలో స్వామి వివేకానంద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు ఆధ్వర్యాన వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి, జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సమాజానికి వారు చేసిన సేవలను కొనియాడారు. వారు చూపిన మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, పోలిశెట్టి పుల్లారావు, షేక్ చినలాలుసాహెబ్, రామచంద్రారావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి గుంటలు, కంప చెట్లు కనిపించకూడదు

● సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో సురేష్ ఆదేశం

మాచవరం, జూలై 4: గ్రామాలలో వీధుల వెంట నీటి గుంటలు, కంపచెట్లు, పేడదిబ్బలు, చెత్తకుప్పలు కనిపిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో సురేష్ సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు సంయుక్తంగా పారిశుధ్య కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ రాజ్ కమిషనర్ నూతనంగా పారిశుధ్యానికి సంబంధించి ఒక యాప్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి రోజు ఆ యాప్‌లో గ్రామాలలో నీటిగుంటలు, కంపచెట్లు, ఎరువుదిబ్బలు గానీ, చెత్తకుప్పలువుంటే ముందుగా వాటిని యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకొని మరుసటిరోజు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలా చేయనివారిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీనికి గాను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంయుక్తంగా కలిసి పనిచేసి ఎలాంటి ఆరోపణలు రాకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం మాచవరం మండలంలో ఎంపీడీవోగా కొన్ని నెలలపాటు పనిచేసిన వరప్రసాద్ ఇటీవల మృతి చెందడంతో ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ వెంగళరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సురేష్, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 30 వరకు స్టాప్ డయేరియా క్యాంపు

అచ్చంపేట, జూలై 4 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆగస్టు 30వ తేదీ వరకు స్టాప్ డయేరియా క్యాంపు జరుగుతున్నట్టు వైద్యాధికారి డాక్టర్ ఇన్నారావు తెలిపారు. గురువారం అచ్చంపేట, తాళ్ళచెరువు గ్రామాల్లో స్టాప్ డయేరియా క్యాంపియన్ నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో తరచుగా వచ్చే అతిసార, నీటి విరోచన వ్యాధుల పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో వాంతులు, విరోచనాలు ఉన్నట్లయితే వారికి వెంటనే జింక్ మాత్రలతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని అందించాలన్నారు. ప్రతి గ్రామంలోని అన్ని సబ్ సెంటర్లలో అంగన్ వాడీ కేంద్రాల్లో, ఆషా కార్యకర్తల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. వర్షాకాలం కావటంతో ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీరు, క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే త్రాగాలని తెలిపారు. పరిసరాల్లో వర్షపు నీరు, మురుగు నీరు నిల్వలు ఉండ కూడదని, నిల్వలు ఉన్నట్లయితే దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వేడి వేడి ఆహార పదార్దాలు భుజించాలని, ఆహార పదార్థాల పై ఈగలు వాల కుండా మూతలు ఉంచాలని కోరారు.

విత్తన, పురుగుమందు దుకాణాల్లో తనిఖీలు

● అనధికార అమ్మకాలు నిలుపుదల

బెల్లంకొండ, జూలై 4 : స్థానిక విత్తనాలు, పురుగు మందుల దుకాణాల్లో గురువారం సాయంత్రం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఈశ్వరరావు పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించినట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి రమణ పేర్కొన్నారు. బెల్లంకొండ ఎస్ఆర్ ఆగ్రో కెమికల్ షాపులో ప్రిన్సిపల్ సర్టిఫికెట్, సోర్స్ సర్టిఫికెట్ లేకుండా విత్తనాలు, పురుగు మందుల అమ్మకాలు జరుగుతున్నాయని, 1983 క్లాజ్ 13(1)ఏ ప్రకారం, క్లాస్-4(ఏ), 1971 ప్రకారం నేరం కావటంతో 460 కేజీల, రూ.2,40,500 విలువగల పురుగు మందులు, 48 కేజీల రూ 18,240 విలువగల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్టు తెలిపారు. అలాగే గ్రామంలోని శాంతి సీడ్స్‌షాపులో కోర్స్ సర్టిఫికెట్ లేకుండా విత్తనాలు అమ్ముతున్నట్లు గుర్తించి రూ.22,420 విలువ గల 59 కేజీల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్టు రమణ తెలిపారు. ఈ తనిఖీల్లో మొత్తం రూ.2,81,160 పురుగు మందులు, 107 కేజీల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేశామన్నారు. ఈ తనిఖీల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రయ్య, మండల వ్యవసాయాధికారి కృష్ణయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

‘అవినీతి కాంట్రాక్టరు’

గోడౌన్ తొలగింపు

● ఆంధ్రజ్యోతి కథనంతో అధికారుల్లో కదలిక..

● యుద్ధ ప్రాతిపదికన గోడౌన్ తొలగింపు

● విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : డీఈఈ రామయ్య



సబ్ స్టేషన్ ఆవరణలోని గోడౌన్‌ను తొలగిస్తున్న సిబ్బంది

మాచర్ల రూరల్, జూలై 4: మండలంలోని రాయవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గోడౌన్ ఏర్పాటు, విద్యుత్ శాఖలోని ఓ కాంట్రాక్టరు అవినీతిపై ఆంధ్రజ్యోతిలో గురువారం ‘అవినీతి కాంట్రాక్టర్’ అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై ఆశాఖ అధికారులు స్పందించారు. గురువారం యుద్ధ ప్రాతిపదికన సబ్‌స్టేషన్ ఆవరణలోని అనధికార గోడౌన్‌ను తొలగించారు. ఈ విషయంపై డీఈఈ రామయ్య మాట్లాడుతూ.. గోడౌన్ ఏర్పాటు నిబంధనలకు విరుద్ధమన్నారు. వెంటనే ఖాళీ చేయిస్తామన్నారు. అలాగే కాంట్రాక్టరు అవినీతి వ్యవహారం పైనా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అందరివాడు వంగవీటి మోహన రంగా

● పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

● మాజీ ఎమ్మెల్యే రంగా 77వ వర్ధంతి

● వివిధ ప్రాంతాల్లో నివాళులర్పించిన నేతలు



అమరావతిలో వంగవీటిరంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాష్యం ప్రవీణ్

అమరావతి, జూలై 4: మాజీ ఎమ్మెల్యే, కాపు సామాజికవర్గ ఆదర్శ నేత వంగవీటి మోహనరంగా అన్నివర్గాల ప్రజలకు అండగా నిలబడి అందరివాడిగా కీర్తిగడించారని, ఆయన సేవలు ఆదర్శప్రాయమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గురు వారం అమరావతిలో రంగా 77వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిం చగా, ఎమ్మెల్యే ప్రవీణ్ పాల్గొని రంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమినేతలు పాల్గొన్నారు.

క్రోసూరు : స్థానిక గాంధీచౌక్‌లో మోహన్‌రంగా విగ్రహానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నేతలు ఉన్నారు.

అచ్చంపేట : స్థానిక ఆంజనేయుని విగ్రహం సెంటర్‌లో రంగా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంథం కోటేశ్వర రావు, వీరబాబు, ఆంజనేయులు, డాక్టర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: మండలంలోని 75 తాళ్ళూరులో మోహన్‌రంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి రంగా అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు వరప్రసాదు, అర్తిమళ్ళ రమేష్, బాబూరావు, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గి: త్వరలోనే మండల కేంద్రమైన దుర్గిలో వంగవీటి మోహన్ రంగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని జనసేన జిల్లా కార్యదర్శి పులి హరి అన్నారు. దుర్గిలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

కారంపూడి: పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్దగల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పలువురు పాల్గొన్నారు.

గురజాలటౌన్: కాపు జేఏసీ ఆధ్వర్యాన గంగవరం గ్రామంలో గల అక్షయ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నేతలు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: పట్టణంలోని వడ్డవల్లిలోనున్న రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో కాపునాడు నేతలు దివ్వెల శ్రీనివాసరావు, కొత్త లక్ష్మయ్య, కే శంకర్, అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లు: పేదలకు అండగా నిలిచి బడుగు బలహీన వర్గాలకు బలమిచ్చిన నేతగా వంగవీటి మోహన్‌రంగా పేరు గడించారని రంగా అభిమాన సంఘ నేతలు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పిడుగురాళ్ల: స్థానిక ఆంధ్రాబ్యాంక్ సెంటర్‌లోని వంగవీటి రంగా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. పేదల అభ్యున్నతికి రంగా ఎంతో కృషి చేశాడని ఆ సంఘ నేతలు పేర్కొన్నారు.

డ్రమ్ములు, టార్పాలిన్ పట్టలు అందజేత

సత్తెనపల్లి రూరల్, జూలై 4: మండలం లోని గోరంట్లలో సన్నా, చిన్న కారు రైతులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డ్రమ్ములు, టార్పాలిన్ పట్టలను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంసీఆర్‌పీ శైలజ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా కల్తీ లేని నాణ్యమైన దిగుబడులు వస్తాయన్నారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాల ఆధారంగా పంటల మార్పిడి విధానాన్ని అవలంబించాలన్నారు. పంటల సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, సేవే ప్రాణం, సేవే జీవితం సంస్థ ప్రతినిధి ఎన్.నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

అవగాహనతోనే వ్యాధుల నిర్మూలన

రాజుపాలెం,జూలై4: వ్యాధుపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే ఆయా వ్యాధులను నిర్మూలించ వచ్చని స్థానిక వైద్యులు కృష్ణకుమార్ తెలిపారు. గురువారం మండలంలోని అనుపాలెం గ్రామంలో వైద్యులు కృష్ణకుమార్ ఆధ్వర్యంలో డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ. భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగలని, దోమతెరలు వాడుకోవాలని, ఇంటిచుట్టూ, ఇంటి లోపల ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు జీవనరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను

ప్రజలకు చేరువ చేయండి

అచ్చంపేట, జూలై 4 : గ్రామసభల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం అన్నారు. గురువారం జరిగిన ఈ గ్రామ సభలో గ్రామ సర్పంచ్ ఏకుల రాములమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ సచివాలయంలోని అన్నిశాఖలకు సంబందించిన అధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలన్నారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి పీ శివయ్య, మాజీ సర్పంచ్ తాళ్ళూరి లక్ష్మీనారాయణ, గోళ్ళమూడి చందు, వెల్ఫేర్ అధికారి నరసింహారావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కుంటా గంగాధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం చిత్రపటం బహూకరణ

బెల్లంకొండ, జూలై 4 : బెల్లంకొండలోని పశు వైద్యశాలకు టీడీపీ మండల కోర్ కమిటీ సభ్యుడు వెన్నా సీతారామిరెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని అందజేశారు. రాజుపాలెం పశు వైద్యశాల ఏడీఏ వీరయ్యకు ఆయన సీఎం చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతు తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి

దరఖాస్తులు చేసుకోండి

రెంటచింతల,జులై 4 : ఉపాధి హామి పథకం కింద పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శంకరరావు,ఏపీవో జయచంద్రలు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని 250 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం లక్ష్యమన్నారు. ఆసక్తి గల వారు 1బీ, అడంగల్, పాసుపుస్తకం, సన్న చిన్నకారు రైతు సర్టిఫికెట్, జాబ్‌కార్డు, ఆధార్ కార్డు నకల కాపీలతో ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

75 శాతం రాయితీపై పశుగ్రాస జొన్న విత్తనాలు

కారంపూడి, జూలై 4: స్థానిక పశు వైద్యశాలలో 75 శాతం రాయితీపై పశుగ్రాస జొన్న విత్తనాలను అందించనున్నట్లు పశువైద్యాధికారి పద్మావతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కో రైతుకు 20 కేజీలు అందిస్తామన్నారు. ఆధార్‌కార్డు, ఫోన్ నంబరు అందించాలన్నారు. అలాగే ఈనెల 6న పశువైద్యశాలలో పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు అందిస్తామన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నందిగామలో గడ్డి విత్తనాల పంపిణీ

సత్తెనపల్లి, జూలై 4 : పల్నాడు జిల్లా పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు పీ.రామారావు, సహాయ సంచాలకులు నరసింహులు నందిగామలోని పశు వైద్యశాలలో పాడి రైతులకు గురువారం గడ్డి విత్తనాలను 75 శాతం సబ్సిడీతో పంపిణీ చేశారు. పశు సంవర్ధక శాఖ అందిస్తున్న సేవలను రైతులు వినియోగించు కోవాలన్నారు. కేజీ 23 చొప్పున రైతులకు అందించారు. జిల్లాకు 49 టన్నుల విత్తనాలు సరఫరా అయినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పశు సంవర్ధక శాఖ డాక్టర్ శిరీష ఉన్నారు.

హాస్టల్ ఇన్‌చార్జి వార్డెన్‌గా సుశీల

రెంటచింతల,జులై 4 : మండల కేంద్రమైన రెంటచింతలలోని బీసీ బాలికల హాస్టల్ ఇన్‌చార్జి వార్డెన్‌గా సుశీలను నియమిస్తూ జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మదుసూధన రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె బీసీ బాలుర వసతి గృహం వార్డెన్‌గా పనిచేస్తున్నారు. ఇప్పటి దాకా బీసీ బాలికల హాస్టల్ వార్డెన్గఆ పనిచేసిన శారద ఉద్యోగ విరమణ చేశారు.

భార్య పై బ్లేడుతో దాడి

నకరికల్లు, జూలై4: మండలంలోని దేచవరం గ్రామంలో మందా బుజ్జయ్య అనే వ్యక్తి అతని భార్య రాజ కుమారి గొంతుపై బ్లేడుతో దాడి చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేచవరం గ్రామానికి బుజ్జయ్య గురువారం భార్య రాజకుమారితో మాట్లాడుతున్న సమయంలో బ్లేడుతో గొంతుపై కోశాడు. అడ్డుకోబోయిన అతని మేనకోడలను బ్లేడుతో దాడి చేస్తానని బెదిరించాడు. చుట్టుపక్కల వారు నిలువరించే ప్రయత్నం చేయగా ఆ బ్లేడుతో తన పై గొంతు పైనే కోసుకొనే ప్రయత్నం చేశాడు. గాయపడిన భార్య, భర్తలు ఇద్దరినీ 108 వాహనంలో నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ కే.నాగేంద్రరరావు దేచవరం వెళ్ళి ఘటనకు గల కారణాలను విచారించారు.

మాజీ సీఎం రోశయ్యకు నివాళులు

సత్తెనపల్లి, జూలై 4 : మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని గురువారం మెయిన్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు, పలువురు ఆర్యవైశ్య నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమిళనాడు గవర్నర్‌గా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య అందించిన సేవలను కొనియాడారు. అనంతరం పేదలకు స్వీట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చౌట శ్రీనివాసరావు, జువ్వాజి రామ్మోహనరావు, దివ్వెల శ్రీనివాసరావు, మద్ది వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, రమణ, పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. కాగా ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం ఆధ్వర్యం లోనూ కొణిజేటి రోశయ్య జయంతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పిడుగురాళ్ల: మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో వున్న కొణిజేటి రోశయ్య విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సామాజిక అభివృద్ధికి రోశయ్య ఎనలేని సేవలు అందించారని ఆర్యవైశ్య నేతలు కొత్త రఘురామయ్య, కనిగిరి శ్రీను, గుండా రామారావు, పాండురంగ శ్రీను, కట్టమూరి శంకరరావు, వనజా సాంబశివరావు, పసుమర్తి రమేష్, చేగు రమేష్, మద్దాళి సుబ్బయ్య, పసుమర్తి సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు నేతలు పేర్కొన్నారు. ఆదేవిధంగా పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పలువురు ఘననివాళులర్పించారు.



పిడుగురాళ్లలో రోశయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867



చేతి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకొని గుంటూరులోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను గురువారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహమ్మద్ పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాళ్ళ వెంకటేష్‌యాదవ్, టీడీపీ నేతలు ఉన్నారు. - **సత్తెనపల్లి.**

ల్యాబ్ పరీక్షలు బయటకు రాస్తే చర్యలు తప్పవు

● వైద్య విధాన పరిషత్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రంగారావు

సత్తెనపల్లి, జూలై 4 : సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో ల్యాబ్ పరీక్షలు బయటకు రాస్తే చర్యలు తీసుకుంటామని వైద్య విధాన పరిషత్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రంగారావు హెచ్చరించారు. గురువారం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏరియా వైద్యశాలలో ల్యాబ్‌లో తనిఖీ నిర్వహించారు. ల్యాబ్ టెక్నీషియన్స్, ఇతర సిబ్బందితో మాట్లాడారు. వైద్యశాలల్లో రోగులకు ఉచితంగా అందించే రక్త పరీక్షల వివరాలను బోర్డు ఏర్పాటు చేసి ప్రదర్శించాలన్నారు. ఆస్పత్రిలో పని చేస్తున్న వైద్యులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ హేమ దంపతులు ఏరియా వైద్యశాలలో సంతకాలు చేసి ప్రైవేట్ వైద్యశాలలో విధులు నిర్వహించటం పై ఆయన మండిపడ్డారు. ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన ఆర్థోపెటిక్ ఆపరేషన్ పరికరాలను పరిశీలించారు. ఆర్థోపెటిక్ రోగులకు ఆపరేషన్‌లు జరిగేలా చూడాలన్నారు. జనరిక్ మందుల షాపులు రోగులకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాల ఆస్పత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావుకు సూచించారు. ఆస్పత్రిలో పని చేస్తున్న డాక్టర్లకు, నర్సులకు, ల్యాబ్ సిబ్బందికి, 4వ తరగతి ఉద్యోగులకు, ఆరోగ్య శ్రీ కింద విధులు విడుదలైనప్పటికీ సంవత్సరం నుంచి ఇవ్వటం లేదని విలేకరులు ఆయన దృష్టికి తీసుకు వెళ్ళగా త్వరలో వారి అందరి ఖాతాల్లో నిధులు జమ అయ్యేలా చూస్తామన్నారు. ఆస్పత్రిలో మందులు కొంత మంది వ్యక్తులు బయటకు తరలిస్తున్నారని, దానికి ఒకరిద్దరు నర్సులు సహకరిస్తున్నారని విలేకరులు ఆయనకు ఫిర్యాదు చేశారు. అటువంటి వారి పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యశాలలో రేడియాలజిస్టును త్వరలోనే నియమిస్తామన్నారు. ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆస్పత్రి ఎప్పుడు ఏ గ్రేడులో ఉంటుందని, దీనికి డాక్టర్లు, సిబ్బంది కృషే కారణమన్నారు ఆయన వెంట సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఆర్‌ఎంవో శోభారాణి, డాక్టర్లు ఉన్నారు.



అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కన్నా నాగరాజు

అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ

● వివిధ ప్రాంతాల్లో ఘనంగా అల్లూరి జయంతి కార్యక్రమాలు

సత్తెనపల్లి, జూలై 4 : అల్లూరి సీతారామరావు జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో స్వామి వివేకానంద చైతన్య భారతీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని సత్తెనపల్లిలో ఆవిష్కరించుకోవటం అభినందనీయమన్నారు. యువత అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జీ శ్రీధర్, దేవరశెట్టి రవి కుమార్, మాదంశెట్టి వేదాద్రి, కట్టా సుబ్రహ్మణ్యం, కొల్లిపర కాశీ విశ్వనాథం, జేపీఎస్ శాస్త్రి, కాపుగంటి రత్తయ్య, స్వామి వివేకానంద చైతన్య భారతీ సభ్యులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఎంపీడీవో మల్లేశ్వరి పాల్గొన్నారు.

అమరావతి: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకట రమణారావు, ఆర్ఐ రాజశేఖర్, రెవిన్యూ సిబ్బంది అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నకరికల్లు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎంపీడీవో జయమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రోసూరు : స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సువర్ణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఇతర కార్యాలయ సిబ్బంది సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు.

దాచేపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అల్లూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మాచవరం: అల్లూరి సీతారామరాజు, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మాచవరం బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద అల్లూరి సీతారామరాజు, కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు యడ్లపల్లి రామారావు, చల్లాపల్లి నరసింహారావు, చిట్టిప్రోలు నరసింహారాలు, గుడె లక్ష్మీనారాయణ, పునులూరి రామయ్య, కొత్తపాలెం రాయుడు, కాశిమళ్ల శౌరిబాబు, గుండా వెంకటేశ్వర్లు, రేగులగడ్డ వలి తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి కమిషనర్ గిరికుమార్, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

బెల్లంకొండ, జూలై 4 : దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌లో భాగంగా మండల కేంద్రమైన బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం బంద్ పాటించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సీహెచ్ పుల్లారావు బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు చిరంజీవి, మహేష్, స్వామి నాయక్ పాల్గొన్నారు.

డెంగీ వ్యాధి వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలి

క్రోసూరు, జూలై 4 : డెంగీ వ్యాధి వ్యాప్తిపై ప్రజలతో పాటు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ సీనియర్ ఉద్యోగి ప్రభావంతి అన్నారు. గురువారం క్రోసూరులో డెంగీ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి గురించి అవగాహన కల్పిస్తూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఎవరికైనా జ్వరం వచ్చినా, శరీరంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా వెంటనే వైద్యులను సంప్రదించటంతో పాటు రక్త పరీక్షలు చేయించు కోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆషా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై ప్రజా ప్రతినిధుల ఏకరువు

పెదకూరపాడు, జూలై 4 : పెదకూరపాడు మండలంలోని పలు గ్రామాల్లో అధ్వాన రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలపై ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సర్వసభ్య సమావేశంలో ఏకరువు పెట్టారు. పెదకూరపాడులోని ఎంపీడీవో కార్యాలయ సమావేశపు హాల్లో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, తహసీల్దార్ జమ్మిగుంట ప్రభాకరరావు, ఎంపీడీవో పీ మల్లేశ్వరి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆదర్శనీయుడు అల్లూరి సీతారామరాజు

● కలెక్టర్ శ్రీకేష్



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జేసీ

నరసరావుపేట రూరల్, జూలై 4: అల్లూరి సీతారామరాజు జీవితం ఆదర్శనీయమని కలెక్టర్ శ్రీకేష్ తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్పందన హాలులో అల్లూరు సీతారామ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి బ్రిటీష్ వారిని ఎదిరించిన ధైర్యం అల్లూరి సీతా రామరాజుద న్నారు. బ్రిటీష్ సైన్యాన్ని ఎదురొడ్డి పోరాడారన్నారు. ఈ సందర్భంగా ఆయన శివాజీ మహారాజ్ చరిత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, డీటీడబ్ల్యూవో వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వంగవీటి మోహనరంగా చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, తదితరులు

వంగవీటి మోహనరంగాకు ఘన నివాళి

నరసరావుపేట టౌన్, జూలై 4: రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 77వ జయంతి కార్యక్రమం పట్టణంలో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు వంగవీటి మోహనరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పోతుల శంకర్, ఏలూరు ప్రసాదు, రాయల శ్రీనివాసరావు, బెల్లంకొండ నారాయణ, అల్లంశెట్టి మోహనరావు, నాగిశెట్టి శ్రీనివాసరావు, రామాయణం రామకృష్ణ, నరహరి, వంగా మధు, మిరియాల ఏడుకొండలు, రాధారంగా మిత్రమండలి అధ్యక్షుడు పోతంశెట్టి రాము, ఎ.ఆనంద్, గుప్తా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

● కాగా పట్టణంలోని జనసేన కార్యాలయంలో వంగవీటి మోహనరంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు జీవీఎస్ ప్రసాద్, షేక్ అర్రుఫ్, జనసేన రొంపిచర్ల మండల అధ్యక్షుడు అచ్చుల సాంబశివరావు, ఆళ్ల శ్రీనివాసరావు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మేడిశెట్టి రామారావు, చిందుకూరి శ్రీనివాసరావు, మీనా దినేష్ తదితరులు పాల్గొన్నారు.

● పట్టణంలోని బరంపేట రిక్షాసెంటర్‌లో రంగా జయంతి కార్యక్రమం జనసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అద్దేపల్లి ఆనంద్‌బాబు, ఆర్కే యాదవ్, చెన్నుపల్లి సాంబ, కృష్ణంశెట్టి గోవింద్, కృష్ణశెట్టి సిద్దయ్య, మిరియాల సుబ్బమ్మ, జక్కా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ రంగారావు జయంతి

వినుకొండటౌన్, జూలై 4: పట్టణంలోని గుమ్మడి కళాపీఠం ఆధ్వర్యంలో సినీ నటుడు ఎస్వీ రంగారావు జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామయ్య, జీడిమళ్ళ శ్రీనివాసరావు, పారెళ్ళ సుబ్రమణ్యం, కోటి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల బాహాబాహీ... నలుగురికి గాయాలు

నరసరావుపేట టౌన్, జూలై 4: నరసరావుపేట టీడీపీలో విబేధాలు బయటపడ్డాయి. గురువారం ప్రకాష్‌నగర్‌లోని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గృహంలో టీడీపీ శ్రేణులు కర్రలతో దాడులు చేసుకున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గృహంలోని పూలకుండీలు సైతం ధ్వంసం అయ్యాయి. డాన్స్‌పార్టీ అమ్మాయి విషయంలో టీడీపీలోని యువకుల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఇరువర్గాల ఘర్షణలో శాఖమూరి మారుతి, నాగూర్, ప్రసాదు, అల్లూరి హరి మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. దాడి సమయంలో ఇంట్లోనే ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఉన్నారని సమాచారం. దాడి ఇంతటితో సమసిపోయే పరిస్థితి కనిపించడం లేదని, మరలా దాడులు జరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

'పింఛన్లు ఆపారని అధికారులకు తప్పుడు ఫిర్యాదు'

నరసరావుపేట టౌన్, జూలై 4: రొంపిచర్ల మండలం పరగటిచర్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆపారని కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌వోకు ఫిర్యాదుచేసి అధికారులను తప్పుదోవ పట్టించారని గ్రామానికి చెందిన కామినేని వెంకటరంగరావు ఆరోపించారు. గురువారం పట్టణంలో పరగటిచర్ల టీడీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కామినేని వెంకటరంగారావు మాట్లాడుతూ పరగటిచర్లలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందరికీ పంపిణీ చేశారని అన్నారు. వీరయ్య అనే వ్యక్తి ఆర్థిక కారణాలతో గ్రామంలో లేకపోవడం వలన అతని ఒక్కడికే పెన్షన్ పంపిణీ చేయలేదన్నారు. గ్రామంలో అందరికి పెన్షన్లు ఇచ్చారని ఫోటోలతో సహా ఆధారాలు ఉన్నాయన్నారు. కామినేని రామారావు, ఏడుకొండలు, సుబ్బరావు, కామినేని వెంకయ్య, సిద్దాబత్తుని జానకీ తదితరులు అధికారులకు ఫిర్యాదు చేసి తప్పుదోవపట్టించారని ఆరోపించారు. ఫిర్యాదుచేసిన వారందరూ పెన్షన్లు తీసుకున్నారని పెన్షన్లు పంపిణీచేసిన సిబ్బంది నుంచి ఆధారాలు తీసుకు వచ్చి మీడియా సమావేశం ప్రదర్శించారు. తప్పుడు ఫిర్యాదు మీద చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.

మహిళ ఆత్మహత్యాయత్నం.. కాపాడిన పోలీసులు

నరసరావుపేట లీగల్, జూలై 4: ఆర్థిక సమస్యల నేపథ్యంలో ఆత్మహత్యాయత్నానికి పడిగట్టిన మహిళను ఆమె కూతురు రెండో పట్టణ సీఐకి ఇచ్చిన సమాచారంతో బాధిత మహిళను కాపాడారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సత్తెనపల్లి పట్టణానికి చెందిన నిర్మల అనే మహిళ పట్టణంలో ఉంటున్న తన కుమార్తె వద్దకు వచ్చింది. గురువారం ఇంటి నుంచి వెళ్ళి తన కుమార్తెకు ఆర్థిక బాధలతో చనిపోవటానికి వెళ్తున్నానని ఫోన్‌చేసి చెప్పింది. దీంతో కంగారు పడిన ఆమె కుమార్తె రెండో పట్టణ సీఐ భాస్కరరావుకు సమాచారాన్ని చేరవేసింది. వెంటనే స్పందించిన ఆయన సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఆమె పిడుగురాళ్ళ రైల్వే స్టేషన్‌లో ఉన్నట్టు గుర్తించి సదరు సమాచారాన్ని పిడుగురాళ్ళ సీఐకి చేరవేశారు. ఆయన ఇద్దరు కానిస్టేబుళ్ళను స్టేషన్‌కు పంపించి సదరు మహిళను కాపాడారు. విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ గార్గ్ ఇద్దరు సీఐలను అభినందించారు.

రేపు జునోసిస్ డే

నరసరావుపేట లీగల్, జూలై 4: ప్రపంచ జునోసిస్ డేను జూలై 6న నిర్వహించనున్నట్టు పల్నాడు జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి కాంతారావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా రూ.20వేలు యాంటీ రాబీస్ టీకాలను సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. అన్ని పశువైద్య ప్రాంతీయ వైద్యశాలల్లో టీకాలు వేయనున్నట్టు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నెంబరు 1962ను సంప్రదించాలన్నారు. రైతులు, ప్రజలు వ్యాధులపై అవగాహన పెంచుకొని తగు నివారణ చర్యలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

నరసరావుపేట లీగల్, జూలై 4: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లింగంగుంట్లలో చోటు చేసుకుంది. గురువారం కాచిగూడ నుంచి గుంటూరు వెళ్ళే ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు తెలుపు రంగు చొక్కా, బ్లూ కలర్ లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసిన వారు స్థానిక రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు.

అన్నవరప్పాడు మేజర్‌కు మరమ్మతులు చేయించండి

● ఎన్నెస్పీ డీఈకి వేల్పూరు గ్రామస్తుల వినతి

వేల్పూరు (శావల్యాపురం) జూలై 4: అద్దంకి బ్రాంచ్ కెనాల్ పరిధిలోని అన్నవరప్పాడు మేజర్ కాలువకట్టలకు ఇరువైపులా పిచ్చిచెట్లు దట్టంగా పెరిగిపోయి కెనాల్‌లోకి వాలడం వలన సాగు, తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామస్థులు నరరావుపేటలోని ఎన్నెస్పీ కార్యాలయంలో డీఈ చాట్రగడ్డ రామారావును కలసి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. రైతులు నాగులపాటి రామకోటేశ్వరరావు, మానం ఏడుకొండలు మాట్లాడుతూ వేల్పూరుకు చుట్టుపక్కల 10గ్రామాలకు అన్నవరప్పాడు మేజర్ పరిధిలో సుమారు 15వేల ఎకరాల సాగుభూమి ఉందని, మేజర్ నీటితోనే 10గ్రామాల ప్రజలు సాగు, తాగునీటి అవసరాలకు వాడుకుంటారని తెలిపారు. స్పందించిన డీఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి అనుమతి రాగానే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

నరసరావుపేట అభివృద్ధికి తోడ్పాటు అందించండి

● ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు



ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, హోంశాఖ మంత్రి అనితను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, జూలై 4: నరసరావుపేట అభివృద్ధికి తోడ్పాటు అందించాలని, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలలో సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విజ్ఞప్తి చేశారు. గురువారం సచివాలయంలో ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, గనులు, జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, నీటి పారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడిను వారి చాంబర్‌లలో కలిశారు. జగన్‌రెడ్డి పాలనలో విద్య, ఉపాధి రంగాలలో తీవ్రంగా దెబ్బతిన్న నరసరావుపేట నియోజకవర్గానికి అండగా నిలవాలని మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాల విషయంలో నియోజకవర్గానికి పెద్దపీట వేయాలన్నారు. గతపాలనలో జగన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విద్యా వ్యవస్థలను, ఉపాధి అవకాశాలను నాశనం చేశారన్నారు. తప్పుడు కేసులు పెట్టి గతంలో టీడీపీ నేతల్ని, కార్యకర్తల్ని వైసీపీ మూకలు వేధించాయని, వారి కేసులు విషయంలో ఉదారంగా వ్యవహరించాలని కోరారు. అదే సమయంలో తప్పుడు కేసులతో వేధించిన అధికారులపై, ఇప్పటికి వైసీపీ నేతలకు వంత పాడుతున్న పోలీసులపై కూడా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హోమంత్రి అనితను కోరారు. వర్షాకాలం మొదలైన నేపథ్యంలో వ్యాధుల నివారణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు నియోజకవర్గంలో సాగునీటి వ్యవస్థ దుస్థితిని మంత్రి నిమ్మల రామానాయుడుకు వివరించారు. ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా కాలువలలో పూడిక కూడా తొలగించక రైతులు అవస్థలు పడుతున్నట్లు వివరించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో త్వరగా కాలువలు శుభ్రం చేయించాలన్నారు. ఎక్సైజ్ విషయంలో చాలా జాగ్రత్తలు అవసరమని, జగన్‌రెడ్డి అమ్మిన కల్తీ మద్యం కారణంగ వందలాది మంది ప్రాణాలు విడిచారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు అండగా నిలవాలని మంత్రులకు విన్నవించారు.

కాల్వల్లో మరమ్మతులు, పూడికతీతలు

మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి

నరసరావుపేట రూరల్, జూలై 4: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షపునీరు ప్రవహించేందుకు పట్టణంలోని ప్రధాన కాల్వలకు మరమ్మతులు, పూడికతీతలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తెలిపారు. మార్నింగ్ విజిట్‌లో భాగంగా మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి 12వ వార్డులోని షాలెంనగర్, కోటేశ్వరరావునగర్, బుర్లబజార్ పరిసర ప్రాంతాలలోని ప్రధాన మురుగు కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు కమిషనర్‌తో మాట్లాడుతూ ఈ డ్రెయిన్‌ఓవర్ ఫ్లో అవడం వల్ల ప్రకాష్ నగర్ ప్రాంతంలోని అన్ని కాలువల్లో నీరు మొత్తం ఈ మేజర్ కాలువలోనే పోవడం జరుగుతుందన్నారు. తరచుగా కాల్వ బ్లాక్ అవ్వడం వలన నీరు పైకి వస్తోందన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతానికి కాలువలో పూర్తిస్థాయిలో పూడిక తీయడం జరుగుతుందని, అదేవిధంగా ఈ కాలువ సంబంధించి శాశ్వత పరిష్కారం మార్గం ఏర్పాటు చేస్తామన్నారు. సంబంధిత ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులను ఆదేశిస్తూ శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగ అధికారులు సమన్వయంతో శాశ్వతంగా సమస్య పరిష్కారం సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. కార్యక్రమంలో 12వ వార్డు మాజీ కౌన్సిలర్ శీలు బాబురావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి, రోశయ్యలకు ఘన నివాళి



సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ మలికా గార్గ్

నరసరావుపేట లీగల్, జూలై 4: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పరిపాలన అదనపు ఎస్పీ రాఘవేంద్ర, ఏఆర్ డీఎస్పీ గాంధీ, ఎస్‌బీ సీఐలు శోభన్ బాబు, సురేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

● చిలకలూరిపేట, జూలై 4: అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక, రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురంల ఆధ్వర్యంలో వేర్వేరుగా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. స్థానిక నరసరావుపేట సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర నేత బీ శ్రీనునాయక్, రోటరీ క్లబ్‌కు చెందిన ఉప్పుటూరి ప్రసాదు, కాపు వెంకటరావు, తోటకూర వేంకట నారాయణ, గల్లా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు.

అల్లూరి, రోశయ్య, వంగవీటి రంగాల జయంతి

● వినుకొండ, జూలై 4: స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య, వంగవీటి మోహన్ రంగా జయతి కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అలూరి సీతారామరాజు, రోశయ్య వంగవీటి మోహన్ రంగా, చిత్ర పటాలకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పూలమాలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గుడివాడ గుర్నాదరావు ఆధ్వర్యంలో రోశయ్య విగ్రహానికి నివాళులర్పించారు. మార్కాపురం రోడ్డులోని వంగవీటి మోహన్ రంగా విగ్రహం వద్ద కాపుసంఘం నాయకులు రంగా జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కురగామల మార్కెట్ అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, పాటు ఆర్యవైశ్య పెద్దలు, కాపునాయకులు, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



అల్లూరి , రోశయ్య, రంగా చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన తదితరులు

● బొల్లాపల్లి, జూలై 4: మండలంలోని వెల్లటూరులో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ వైభవ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పేరం వేణు ఆధ్వర్యంలో రోశయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి కల్యాణ మండపంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పేరం వేణు మాట్లాడుతూ ఆర్థికమంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా రోశయ్య అందించిన సేవలను ఎంతోమంది రాజకీయ నాయకులకు మార్గదర్శకమని కొనియాడారు. కార్యక్రమంలో కజ్జాయం లక్ష్మీనారాయణ, కోట సుబ్బారావు, అర్వపల్లి వెంకట నరసింహారావు, పేరం సోమశేఖరం, మండవ సత్యనారాయణ, గ్రంధిశిల గురువుశెట్టి, కజ్జాయం వెంకటేశ్వరరావు, గజ్వేలు సుబ్బయ్య, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్, జూలై 4: వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా స్థానిక శ్రీనివాస్‌నగర్‌లో చింత సుబ్బు నాయుడు ఆధ్వర్యంలో అన్నదానం, కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఏలూరు ప్రసాద్, గాలం కోటేశ్వరరావు, అల్లంశెట్టి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాధా రంగా మిత్ర మండలి నాయకులు పోతాంశెట్టి రాము,అద్దేపల్లి ఆనంద్,గుప్తా. శ్రీకాంత్, జనసేన నాయకులు మిరియాల. సోము మరియు శ్రీనివాస నగర్ యూత్ చింత శంకర్, చింత అన్నమయ్య,గుంటుపల్లి గోపి, అన్నం ఈశ్వర్, పవన్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

● చిలకలూరిపేట, జూలై4: పట్టణంలోని విశ్వనాథ్ థియేటర్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం దగ్గరలో ఉన్న రంగా విగ్రహాలకు పాలాభిషేకాలు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జనసేన పార్టీ నాయకులు రాజా రమేష్ పాల్గొని వంగవీటి రంగాకు ప్రజల హృదయాల్లో చెరగని స్థానం ఉన్నదని చెప్పారు. రంగా ఆశయాలకు అనుగుణంగా జనసేన పార్టీ పని చేస్తుందని తెలిపారు. పురుషోత్తమపట్నం అడ్డరోడ్డు సెంటర్ వద్ద జరిగిన మరొక కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వంగవీటి మోహన్‌రంగా జయంతిని ఘనంగా నిర్వహించారు.

పల్నాడు మిర్చి రైతులకు వ్యాపారి టోకరా

గుంటూరు, జూలై 4: పల్నాడు ప్రాంతానికి చెందిన మిర్చి రైతులను మోసం చేసిన వ్యాపారిపై చర్యలు తీసుకుని తమ డబ్బు తమకు ఇప్పించాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ మేరకు గురువారం మరోసారి ఆయా బాధిత రైతులు తెలుగు మహిళా నాయకురాలు వేగుంట రాణి ఆధ్వర్యంలో పోలీస్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ వ్యాపారి రవికుమార్ తమ వద్ద రూ.3 కోట్లు ఖరీదు చేసే మిర్చి కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడన్నారు. డబ్బులు అడగడానికి వెళ్లితే వ్యాపారి రవికుమార్ తమ వ్యక్తులతో దాడి చేయిస్తున్నాడని బాధిత రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం గంధసిరి గ్రామానికి చెందిన 70మంది మిర్చి రైతుల వద్ద రూ. 3కోట్ల రూపాయల విలువచేసే మిర్చి కొనుగోలు చేసాని బాధిత రైతులు వాపోయారు. తమకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోతే సామూహిక ఆత్మహత్యలుతప్ప మరో మార్గంలేదని బాధి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

75శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ

కారుమంచి (శావల్యాపురం) జూలై 4: ప్రభుత్వం 75శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలను అందజేస్తుందని కారుమంచి సెక్టార్ పశువైద్యాధికారి సోమల గుణధీర్ అన్నారు. మండలంలోని కారుమంచి పశువైద్యశాలలో గురువారం పశుగ్రాసం విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. వైద్యాధికారి గుణధీర్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో పశుగ్రాసం విత్తనాలు కేజీ ధర రూ.92 ఉండగా దానిలో రూ.69 రాయితీపోను రైతులకు రూ.23లకే ప్రభుత్వం అందిస్తుందన్నారు. మండలంలోని కారుమంచి, శావల్యాపురం సెక్టార్లకు ఒక్కో టన్ను చొప్పున పశుగ్రాసం విత్తనాలు ప్రభుత్వం అందజేసిందని, ఒక్కో రైతుకు వారికున్న పశువులను బట్టి 10 నుంచి 20కేజీల వరకు అందజేస్తామన్నారు. గొర్రెలకు మూతిపుండ్లవ్యాధి సోకకుండగా నివారించేందుకు వచ్చే సోమవారం నుంచి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ కాశయ్య, యానిమల్ హజ్‌బెండరీ అసిస్టెంట్లు రాధ, అజయ్ పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండలంలోని కర్లకుంట పశు వైద్యశాలలో పశు పోషకులకు రాయితీపై గడ్డి జొన్నల విత్తనాలు పంపిణీ చేస్తున్నట్టు వైద్యాధికారి ఆవుల సాయి మహేష్‌రెడ్డి గురువారం తెలిపారు. అలవాల, కొనకంచివారిపాలెం, గోగులపాడు, కర్లకుంట, రామిరెడ్డిపాలెం, బుచ్చిబాపన్నపాలెం, అన్నవరం, ఆరేపల్లి పశుపోషకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజలకు ప్రభుత్వానికి ఉద్యోగులే వారధి

● డాక్టర్ చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, జూలై 4: ప్రజలకు ప్రభుత్వానికి వారధి ఉద్యోగులేనని, సేవలు విషయంలో నిర్లక్ష్యం చూపిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం పట్టణంలోని భువనచంద్రటౌన్ హాల్‌లో సచివాలయం సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సచివాలయం సిబ్బందితో పింఛన్లు పంపిణీ సాధ్యంకాదని గత పాలకులు ఎన్ని కుట్రలు చేశారో చూశామన్నారు. పేదలకు మేలు చేసే విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల విలీనాన్ని రద్దు చేయాలి

శావల్యాపురం, జూలై 4: ప్రాథమిక పాఠశాలల విలీనంతో ప్రాథమిక విద్య పూర్తిస్థాయిలో నిర్వీర్యంగా మారిందని, ప్రాథమిక పాఠశాలలను విలీనం చేస్తూ వైసీపీ ప్రభుత్వం జారీచేసిన 117జీవోను నూతన ప్రభుత్వం రద్దుచేసి ప్రాథమిక పాఠశాలలకు పునర్ వైభవాన్ని తెచ్చేలా ఎస్టీయూ తరపున కృషి చేయాలని పలువురు ఉపాధ్యాయులు గురువారం ఎస్టీయూ నాయకులతో మొరపెట్టుకొన్నారు. ఎస్టీయూ సభ్యత్వ నమోదులో బాగంగా మండలంలోని కారుమంచి, వయ్యకల్లు, గుంటుపాలెం, మతుకుమల్లి, బొందిలిపాలెం, శానంపూడి, ముండ్రువారిపాలెం, చిన్నకంచెర్ల, పిచికలపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఎస్టీయూ నాయకులు సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొనియున్న సమస్యలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటిని త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు ఎస్టీయూ నాయకులను కోరారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ఈపూరు, జూలై 4: ఈపూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పంపిణీ చేశారు. పాఠశాలలోని 110మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,పెన్సిళ్ళు, రబ్బర్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దేవతి స్వరాజ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు దాతల సాయం ఎంతైనా అవసరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థుల భవిష్యత్‌ను బంగారు బాటగా మారుస్తారన్నారు. కార్యక్రమంలో మద్దం వెంకట్రావు, వీరాంజనేయులు, యలమంద, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11226, 99854 11220
99852 07026

జగన్‌రెడ్డి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది

● టీడీపీ పల్నాడు జిల్లా కార్యదర్శి కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూలై 4: ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. గడచిన ఐదు సంవత్సరాలు జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వం చేసిన దమనకాండ, అకృత్యాలు, నీచరాజకీయాలు ప్రజలు గుర్తుపెట్టుకున్నారు కాబట్టే వైసీపీకి పదకొండ నంబరు ఇచ్చి పంగనామాలు పెట్టారనే సంగతి గుర్తుంచుకుంటే మంచిదన్నారు. ఇంత జరిగినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిగ్గులేకుండా ఇంకా మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నాడంటే ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. ఓటమికి కారణాలు తెలుసుకోకుండా అసత్యపు మాటలు మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి అమాయకత్వానికి జాలిపడాలో ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు.



వ్యాపారవేత్త నాగసరపు రూపేష్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వ్యాపారవేత్తలు

ఘనంగా రూపేష్‌గుప్తా జన్మదిన వేడుకలు

నరసరావుపేట రూరల్, జూలై 4: పట్టణానికి చెందిన వ్యాపారవేత్త మాజీ మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా తనయులు నాగసరపు రూపేష్ గుప్తా జన్మదిన వేడుకలు గురువారం నరసరావుపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్తలు, స్నేహితులు నాగసరపు రూపేష్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేని జగన్: ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, జూలై 4: ప్రజాస్వామ్యం అంటే గౌరవం లేని వ్యక్తి జగన్‌మోహనరెడ్డి అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇటీవల ఎన్నికల పోలింగ్‌లో ఈవీఎం ధ్వంసం చేసి అడ్డువచ్చిన వారిపై దాడిచేసి గాయపరచిన నేరానికి జైలుకు వెళ్ళిన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వెనకేసుకొస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఓడి పోయిన తరువాత మొదటిసారి బయటకు వస్తూనే జైలులో ఉన్న వారిని ఓదార్చటాన్ని బట్టే అతని విపరీత మనస్థత్వాన్ని మరోసారి ప్రజల ముందు జగన్ బయట పెట్టుకున్నారన్నారు. ఎన్నికల క్రతువులో అత్యంత కీలకమైన ఈవీఎంను పగలగొట్టడమే కాక అదేదో ఘనకార్యంలా మాట్లాడటం చూస్తుంటే జగన్ అసలు ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం పనికి రాని వ్యక్తిలా కన్పిస్తున్నాడన్నారు. ఐదు సంవత్సరాలు అధికారమే అండగా మాచర్ల, పల్నాడు ప్రాంతంలో పిన్నెల్లి సోదరులు చేసిన దారుణాలు, అవినీతి అక్రమాలపై లోకం కోడై కూస్తున్నా వాళ్ళేదో అమాయక చక్రవర్తులు, అన్యాయంగా కేసులు పెట్టారని మాట్లాడటం అత్యంత హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలను బెదిరించటం, దాడులు చేయటం, హత్యలు, ఖనిజ వనరుల లూటీపై పిన్నెల్లి చేసిన నేరాలన్నీ రుజువైతే జీవిత కాలం అతడు జైల్లోనే గడపాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం నిజంగా వేధించాలనో, కక్ష సాధించాలనో అనుకుంటే ఈ పాటికి ఒక్క వైసీపీ నాయకుడు కూడా బయట తిరిగే పరిస్థితి ఉండదన్నారు.

పోగొట్టుకున్న ఐదు సెల్‌ఫోన్‌లు అందజేత

చిలకలూరిపేట, జూలై 4: చిలకలూరిపేట అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న ఐదు సెల్ ఫోన్‌లను పోలీసులు సంబంధిత వ్యక్తులకు గురువారం అందజేశారు. పట్టణ సీఐ పీ రమేష్ బాధితులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను వారికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

చిలకలూరిపేటలో విద్యా సంస్థల బంద్

చిలకలూరిపేట, జూలై 4: చిలకలూరిపేటలో గురువారం పలు సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ జరిగింది. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్ళి వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్రం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్రాలకు అప్పగించాలని, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలను నిగ్గు తేల్చాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బొంతా భగత్‌సింగ్, ఎం నాగేశ్వరరావు, పీ గోపీచంద్, జీ జగదీష్, టీ సాహిత్ కుమార్, శ్రీనివాసరరావు, సాయి శ్రీనాథ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఈ చెట్టును తొలగించరూ...



గుంటూరు - కర్నూలు రహదారిపై పడిన చెట్టు

నాదెండ్ల, జూలై 4: మండల పరిధిలోని గుంటూరు - కర్నూలు రహదారిపై గొరిజవోలు గ్రామ పరిధిలో మూడు రోజుల క్రితం ఒక చెట్టు నేల కూలింది. వర్షంతో పాటు గాలి వీయటంతో నుదురుపాడు రైలే ఫ్లైఓవర్ సమీపంలో మలుపు వద్ద ఈ చెట్టు రోడ్డుపై పడింది. రోడ్డుపై పడ్డ చెట్టును మూడు రోజులు గడుస్తున్నా ఎవ్వరూ తొలగించ లేదు. మలుపు సమీపంలో చెట్టుపడటంతో బస్సులు, లారీల వారు ఇబ్బందులు పడుతున్నారు. గుంటూరు వైపు నుంచి వచ్చే వాహనాలు కనపడటం లేదు. రహదారిపై పడి ప్రమాద భరితంగా మారిన ఆ చెట్టును తొలగించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా గట్టు సరోజిని

చిలకలూరిపేట, జూలై 4: స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నూతన అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన గట్టు సరోజిని, కార్యదర్శిగా నార్నె జయలక్ష్మి గురువారం పదవీ స్వీకారం చేశారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వారితో పాటు కొత్త కార్యవర్గం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. డాక్టర్ గట్టు రంగారావు, డాక్టర్ పేర్ని కృష్ణమోహన్‌లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ళ జయమ్మ, మారెళ్ళ ఇందిర, కోలా విజయలక్ష్మి, రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పర్యవేక్షించిన టీడీపీ నాయకులు

చిలకలూరిపేట, జూలై 4: స్థానిక శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సూచన మేరకు పట్టణంలోని 8వ వార్డులో పారిశుధ్య పనులను టీడీపీ నాయకులు గురువారం పర్యవేక్షించారు. ఆ వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి, నియోజకవర్గ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, వార్డు అధ్యక్షుడు గోపిదేశి గంగాధరరావు, కొత్త కోటేశ్వరరావు, గోపిదేశి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో చోరీ

నాదెండ్ల, జూలై 4 : మండలంలోని గణపవరంలోని ఒక ఇంటిలో చోరీ జరిగిన విషయాన్ని గురువారం ఉదయం గుర్తించారు. గ్రామంలోని సంగం డెయిరీ పాత బూత్ సమీపంలో నివశిస్తున్న మిరియాల రామకృష్ణ దంపతులు మంగళవారం రాత్రి హైదరాబాద్ వెళ్ళారు. గురువారం ఉదయం తిరిగి వచ్చేటప్పటికీ బీరువా పగల గొట్టిన విషయాన్ని గుర్తించారు. బీరువాలో ఉన్న రూ.22వేలు నగదు, రెండు పట్టు చీరలు చోరీ అయినట్లు రామకృష్ణ తెలిపారు. చోరీపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. ఇటీవలి గణపవరం గ్రామంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నాదెండ్ల, జూలై 4: మండలంలోని గొరిజవోలులో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు డీఈఈ అశోక్ కుమార్ తెలిపారు. కొత్త విద్యుత్ లైన్‌ల మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.